# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12మంగళవారం 10 సెప్టెంబర్ 2024

Digital Edition


## లలిత జ్యువెలర్స్ కోటి విరాళం


**ప్రజా గొంతుక డెస్క్**



లలిత జ్యువెలర్స్ యజమాని కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ వరద బాధితులకు తన వంతు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. సోమవారం విజయవాడలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని ఆయన కలిశారు.వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా లలిత జ్యువెలర్స్ అధినేతను సీఎం చంద్రబాబు అభినందించారు.తర్వాత కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎంచంద్రబాబు నాయుడిని ప్రశంసలతో ముంచెత్తారు. ఏపీప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు 75 ఏళ్ల వయసులోకష్టపడుతున్నారు. ఇంటికి కూడా వెళ్ళకుండా బస్సులోఉంటూ వరద బాధితులను ఆదుకోవడం కోసం నిరంతరంకృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికి తోచిన సాయంవారు చేయాలి. డబ్బులు ఎవరికీ ఊరికే రావు.. ఎవరికితోచినంత వారు సాయం అందిస్తే ప్రభుత్వానికి తోడ్పాటుగాఉంటుందని కిరణ్ కుమార్ అన్నారు. కాగా, వరద బాధితులసహాయార్థం టీడీపీ నేత అంగర్ రామ్మోహన్ రావు విరాళంఅందించారు. విజయవాలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి 5 లక్షల రూపాయలచెక్కు అందజేశారు. ఆయనను సీఎం చంద్రబాబుఅభినందించారు.

## తీరం దాటిన వాయుగుండం..

**ప్రజా గొంతుక డెస్క్**




వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం పూరీకి వాయవ్య దిశగా పయనిస్తోందని, దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది.. అయితే.. తీవ్ర వాయుగుండం పూరీ సమీపంలో తీరం దాటినట్లు అధికారులు తెలిపారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి..వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం పూరీకి వాయవ్య దిశగా పయనిస్తోందని, దీని ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది.. అయితే.. తీవ్ర వాయుగుండం పూరీ సమీపంలో తీరం దాటినట్లు అధికారులు తెలిపారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. కోస్తాలోనూ పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రెండు రోజులపాటు కోస్తాంధ్రకు వర్ష సూచన చేసింది. కొన్ని జిల్లాల్లో ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.

## వరద బాధితులకు చిట్టి చేతులతో పెద్ద సాయం..

### వీడియో షేర్ చేసిన సీఎం చంద్రబాబు

**ప్రజా గొంతుక డెస్క్**



ప్రస్తుతం చంద్రబాబు షేర్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిని కోట్ చేసిన చంద్రబాబు.. ఇది తనను ఎంతో మురిసిపోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడుమండలం పడమర విప్పర్రు గ్రామానికి చెందిన ఓ స్కూల్ విద్యార్థులుబెజవాడను బుడమేరు ముంచేసింది.. గత వారం రోజులుగా విజయవాడ పట్టణం వరద బీభత్సంతో అస్తవ్యస్థంగా మారింది. వరద ముంపుతో బాధితులు సర్వస్వం కోల్పోయి రోడ్డునపడ్డారు. వరద బాధిత కుటుంబాలకు సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.. ఈ క్రమంలో అనేక మంది ముందుకు వచ్చారు. వీరిలో ఎంతో మంది సినీ ప్రముఖులతో పాటు, సంపన్నులు, వ్యాపార, పారిశ్రామిక వేత్తలు కూడా ఉన్నారు. కోట్ల రూపాయల సాయం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు చిన్నారుల అందించిన వరద సహాయం సీఎం చంద్రబాబును కదిలించింది. చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయంటూ అందుకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. ఆ చిన్నారుల్ని ఎంతగానో ప్రశంసించారు సీఎం చంద్రబాబు.

## పిఏసి ఛైర్మన్ గా అరికెపూడి గాంధీ

**ప్రజా గొంతుక డెస్క్**



పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి ఛైర్మన్లను నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ప్రజా పద్దుల సంఘం ఛైర్మన్గా కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య నియామకం అయ్యారు.పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్స్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు.ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.

## చేనేత కార్మికులను రుణ విముక్తులను చేస్తాం

**ప్రజా గొంతుక డెస్క్**






కేసీఆర్కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని(ఐఐహెచ్) వర్చువల్గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్లో ఫాంహౌస్ లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్లోకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు.ఐఐహెచ్లో ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు అకాడమీలో ఐఐహెచ్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. "గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు.



## బెంగళూరులో కూర్చొని మాపై బురద జల్లుతున్నారు



**ప్రజా గొంతుక డెస్క్**

ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులుఒడ్డుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తనతో సహా మంత్రులు, అధికారులు బురదలోనే తిరుగుతున్నారని చెప్పారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం చంద్రబాబు పర్యటించారు. కబేళా సెంటర్లో వరద బాధితులతో మాట్లాడారు. తొమ్మిది రోజులుగా ప్రజలు పడిన బాధలు వర్ణనాతీతమన్నారు. బుడమేరుకు గండ్లు పడినా గత పాలకులు పట్టించుకోలేదని, బుడమేరు ప్రాంతాన్ని కబ్జా చేశారని విమర్శించారు.ప్రభుత్వానికి ఎన్నో కష్టాలు ఉన్నాయి. రూ. పదిన్నర లక్షల కోట్ల అప్పు చేసి జగన్ గద్దె దిగిపోయారు. వచ్చి ఈ బురదలో తిరిగి ఉంటే చేసిన పాపాలు కొంతయినా పోయేవి. కానీ, బెంగళూరులో కూర్చొని మాపై బురద జల్లుతున్నారు. ఇంత పెద్ద మహా యజ్ఞంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా అధిగమించుకుంటూ ముందుకెళ్తున్నాం. వరదల్లో నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం. వారికి ఆదాయం వచ్చే మార్గాలు కల్పిస్తాం" అని సీఎం అన్నారు.

## నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో

# పాల్గొన్న. నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ నక్కల లింగారెడ్డి అనుముల మండలం



ప్రజా గొంతుక న్యూస్ హాలియా: హైదరాబాద్ లో బడ్లగూడ నాగోల్.శ్రీ కనకమహాలక్ష్మి కన్వెన్షన్ నందు.జరిగిన మాజీ మంత్రి వర్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాజీ వ్యక్తిగత కార్యదర్శి వల్లెపు వెంకట్ గారి కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై.ఆశీర్వదించిన.నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు. బి.ఆర్.యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.వి.రామారావు ఉన్నారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది తెలంగాణ హైకోర్టు. సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం. తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.కోర్టు తీర్పుతో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలలో టెన్షన్ పెరిగిపోయింది. అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? హైకోర్టు ఎలా రియాక్ట్ అవుతుందోనని ఉత్కంఠ నెలకొంది.ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు.ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. మరి స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9:



మెదక్ జిల్లా.శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవ ఎన్నిక తమపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యుల నమ్మ కాని వమ్ము చేయాకుండా జర్నలిస్టుల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నూతన ఎన్నికైన అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ని ఓ ఫంక్షన్ హాల్ లో అదివారం శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శిగా గోవిందరాజ్ చారి, గౌరవఅధ్యక్షులుగా వెంకటేష్, ఉపాధ్యక్షునిగా బి.నర్సింలుగౌడ్, కార్యదర్శిలుగా ఆర్. నగేష్, కోండ సంపత్ కుమార్ చారి, ఎస్ వేంకటేష్,కోశాధికారిగా షబ్బీర్ ప్రచార కార్యదర్శిగా ఎస్.ఆనంద్, సలహాదారులుగా డి.సంతోష్, కే,సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా గణేష్ కుమార్ చారి, ఏం డీ ఖదీర్,బాలు నాయక్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పద్మ చారి, ఆర్.శ్రీకాంత్, పి.సందీప్, ప్రవీణ్, వెంకటేష్ ఎన్నికయ్యారు.

## ఎడ్ల దివ్యశ్రీ కి ముదిరాజ్ సంఘం నేతలు చేయుత

శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



గత నెలలో ఎడ్ల నరసింహ ముదిరాజ్ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని శంషాబాద్ టౌన్ మున్సిపల్ ముదిరాజ్ సంఘం సభ్యులు తో కలిసి మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్వర్గస్తుడైన కీర్తిశేషులు ఎడ్ల నరసింహ ముదిరాజ్ గారి ఏకైక కూతురు ఉన్నత చదువుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దానికి సహాయంగా పోస్ట్ ఆఫీస్ లో దివ్యశ్రీ పేరుపై ఖాతాను ఓపెన్ చేసి ఒక లక్ష 1,11,000 వేల నగదును జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ..... ముదిరాజ్ సంఘం సభ్యుడైన ఎడ్ల నరసింహ ముదిరాజ్ కుటుంబానికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్య ఆర్థికంగా చేతన అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కమిటీ మెంబర్స్ ముదిరాజ్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.. దివ్యశ్రీ ముదిరాజ్ కి ఆర్థిక సహాయం అందించడంలో ఎస్ .జె .ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ కృషి నీ అభినందించారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ముదిరాజ్ కుటుంబ బంధువుకి కృతజ్ఞతలు తెలిపారు.

# భారీగా పెరగనున్న కూరగాయల ధరలు!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గతకొన్ని రోజుల నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయి. దీంతో చాలా జాతీయ రహదారులు నదులను తలపిస్తున్నాయి. అనేక ప్రాంతాలు నీట మునిగియి. ఇలాంటి నేపథ్యంలోనే సామాన్య ప్రజలు ఓ విషయాన్ని గుర్తు చేసుకోవాలి. త్వరలో కూరగాయల ధరలు భారీగా పెరగనున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఉన్న కూరగాయల ధరలకే తట్టుకోలేక సామాన్యులు అల్లాడిపోతున్నారు. ఇలాంటి సమయంలో త్వరలో ఇంకాస్తా పెరుగుతాయనే వార్తలు బయటకు వస్తున్నాయి. గతకొన్ని రోజులుగా కురుస్తున్నవానలకు భారీగా పంట నష్టం జరిగింది. చేతికి వచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో కురిసిన వానలకు కూరగాయల పంటలు బాగా దెబ్బతిన్నాయి. అలానే మార్కెట్లకు రావాల్సిన కూరగాయల వాహనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి.దీంతో మార్కెట్లో కి రావాల్సిన కూరగాయలు ఆలస్యం అవుతున్నాయి. దీంతో ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న కూరగాయల నిల్వలు తగ్గిపోయి.రాబోయే రోజుల్లో సప్లయ్ బాగా పడిపోతే.ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, కూరగాయాలు వంటి వాటిధర భారీగానే ఉండగా.త్వరలో మరింత పెరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైన వరకు కూరగాయలను ముందుగా సేకరించుకుంటే ఉత్తమమని పలువురు అభిప్రాయాపడుతున్నారు. వరదల సాకుగా చూపి.వ్యాపారస్తులు కూడా కూరగాయల ధరలు అమాంత పెంచేస్తారని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికి..రానున్న రోజుల్లో కూరగాయల ధరలు పెరగనున్నాయనే నేపథ్యంలో సామాన్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. అని నిపుణులు అంటున్నారు.

# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి సహాయ నిధికి నెల వేతనం విరాళం ప్రకటించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్, సెప్టెంబర్ 09 (ప్రజా గొంతుక):



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తన వంతు సాయంగా ఒక నెల వేతనం రూ. 2,75,000 సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందుకే తన వంతుగా నెల జీతం విరాళం ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు “కాళోజీ”



కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులర్పించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 09 (ప్రజా గొంతుక):

తెలంగాణ సాధనలో, ప్రగతిలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ కలెక్టర్ ప్రవీణ్య నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు కాళోజీ నారాయణ రావు అని అన్నారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని తెలిపారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజీ రచనలతోనే యువతను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించాయని, తన రచనల ద్వారా పెత్తందారీ వ్యవస్థ అన్యాయాలను ఎదిరించాడని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజీ రచనలు యువతలో స్ఫూర్తిని రగిలించాయని, సామాజిక సమస్యలపై పోరాడిన మహనీయుడు కాళోజి అని స్మరించుకున్నారు.

# భవిష్యత్ తరాలకు మనం ప్రకృతి సంపదను అందించాలి-సీఎం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



హైడ్రా కూల్చివేతలపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.చెరువులను ఆక్రమించేవాళ్లను వదిలిపెట్టం.ఎంత ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గేది లేదు.చెరువుల పరిరక్షణ ఎంతో కీలకం.కబ్జాదారుల చెర నుంచి చెరువులను రక్షిస్తాం.శ్రీకృష్ణుడిని ఆదర్శంగా తీసుకుని.ప్రకృతి సంపదను పరిరక్షిస్తున్నాంచెరువులను కబ్జా చేసే వారి భరతం పడతాం.చెరువుల్లో శ్రీమంతులు ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారు.ఫాంహౌస్‌ల డ్రైనేజీ కాల్వను గండిపేటలో కలిపారు.మీ విలాసం కోసం వ్యర్థాలను చెరువులో కలుపుతారా.అక్రమ నిర్మాణాలను వదిలే ప్రసక్తే లేదు ఎన్ని ఒత్తిడులు వచ్చినా కబ్జాదారులను వదలం.ప్రకృతిసంపద విధ్వంసం చేస్తే ప్రకృతి ప్రకోపిస్తుంది.చెన్నై, వయనాడ్‌లో ప్రకృతి ప్రకోపాన్ని చూశాం.భవిష్యత్ తరాలకు మనం ప్రకృతి సంపదను అందించాలి.

## గోపరాజు పల్లి లో కోతుల భారీ నుండి కాపాడండి

వలిగొండ సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతుల భారీ నుండి కాపాడాలని గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఇప్పటికే అనేకమందిని కోతులు కరిచాయని మరి కొంతమందిని కరవకముందే అధికారులు ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు పోలీస్ శాఖ రెవిన్యూ ఎండిఓ అటవీశాఖల అధికారులు. వెంటనే కోతులను పట్టి వేరే అటవీ ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు

## .ఈనెల 30న భద్రాచలం ఐటిడిఏ ధర్నా చౌక్ ఎదుట రిలే దీక్షలు. పాయం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెద్ది పెళ్లి గ్రామంలో సోయం శుక్రరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం లో ఉన్న సమస్యలను అధికారులు త్వరత గతిన పరిష్కరించాలని అడుగుతున్నాము తప్పా వేరే కొత్త సమస్యలు పరిష్కరించాలని మేము అడగడం లేదని అధికారులను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము షెడ్యూలు ప్రాంత హక్కుల పరిరక్షణకు జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు హైడ్రా కన్నా పవర్ ఫుల్ ఒకటి బై 70 చట్టం ఏజెన్సీలో కొనసాగుతునా ఆ దిశగా అధికారులు ఎందుకు ముందుకు పోవడం లేదని ప్రశ్నించారు షెడ్యూలు ప్రాంతాలలో వలస గిరిజనేతరులు దర్జాగా సర్వే నెంబర్50/3,50/4,50,5, గ్రామ కంఠంలో ప్రముఖ వైద్యుడు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అనుభవిస్తూ చట్ట ఉల్లంఘనకు పాల్పడుతూ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుంటే గడిచిన 40 ఏళ్ల కాలంలో గిరిజన చట్టాన్ని రూపురేఖలు లేకుండా చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు. పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఘాటుగా ప్రశ్నించారు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమ్ కావాలంటే ఈ నెల 30న జరిగే రిలే దీక్షలను ఆదివాసులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క సమావేశంలో సోడి పాండు. నాగేశ్వరరావు. కనితి రాంబాబు. లక్ష్మయ్య. ప్రవీణ్. సమ్మయ్య. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా

బడంగ్ పేట్ మున్సిపాలిటి 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ ఆధ్వర్యంలో గణపతి పూజ శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అమడాపురం కృష్ణ గౌడ్, ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



సిద్ధి గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని బడంగ్ పేట్ మున్సిపాలిటి 28వ డివిజన్ లోని శ్రీకృష్ణ కాలనీ ఆధ్వర్యంలో .వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో యూత్ సభ్యులు మొదటి రోజు పూజ ఘనంగా జరిపారు.ఈ పూజ ఆధ్వర్యంలో జరిగినటువంటి గణేష్ ఉత్సవ కమిటీ పూజా కార్యక్రమానికి హాజరైనటువంటి శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా రెండవసారి నియమితులైనటువంటి,అమడాపురం కృష్ణ గౌడ్,వారికి శ్రీ కృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు, శ్రీ వైకుంఠపురం కాలనీ అధ్యక్షులుగా రెండవసారి, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు పెద్దలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, అలాగే మన కాలనీకి అభివృద్ధి కొరకై ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడారు. ఎ రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్ .దితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికయిన సుల్తానాబాద్ క్రీడాకారులు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ సబ్ జూనియర్స్ ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయిన సుల్తానాబాద్ ఖేలో ఇండియా ఖోఖో క్రీడాకారులు కూకట్ల అఖిల్ యాదవ్, కాంపల్లి మహాలక్ష్మి, (సెయింట్ మేరీస్ హైస్కూల్) శ్రీగిరి అఖిరనందన్, (ఆల్ఫోర్స్ హైస్కూల్) ఎంపిక అయినారు. ఈ సందర్భముగా అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు, ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ లోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ నుండి ముగ్గురు క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంతో చాలా సంతోషకరమైన విషయమని, ఖోఖో క్రీడా గ్రామస్థాయిలో తెలిసిన క్రీడా అని, ఎంతోమంది లో ప్రతిభ ఉన్న సరైన అవకాశం లేక వారిలోని ప్రతిభ అంతరించిపోతుందని,అలాంటి వారికి భారతదేశ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖేలో ఇండియా భాగంలో పెద్దపల్లి జిల్లా కు ఖో ఖో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల అనేకమంది మట్టిలో మాణిక్యాలు ఈ అవకాశం వల్ల వారి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ ,అంతర్జాతీయ క్రీడాకారులుగా అవకాశం పొందే వేదిక అవుతుందని అన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు మానకొండూరు మండలం, దేవ్ పల్లిలోని గురుకుల పాఠశాలలో ఎంపికైన క్రీడాకారులు ఖోఖో శిక్షణ శిబిరంలో పాల్గొని, 13,14,15 తేదీలలో బువనగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడలో పాల్గొనలని కోరుతూ.. ఎంపికైన క్రీడాకారులను ఖేలో ఇండియా కోచ్ గేల్లు మధుకర్ అభినందించారు. ఈసందర్భముగాడి వై ఎస్ ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ , సీనియర్ క్రీడాకారులు గాజుల రాయమల్లు, పారుపల్లి వెంకట ఉమాపతి, పారుపల్లి గుణపతి, కుమార్ కిషోర్, సీనియర్ పిఈటీలు అంతటి శంకరయ్య, బత్ర శ్రీనివాస్, దాసరి రమేష్, పాక మహేశ్, బైరగోని రవీందర్, యూనిస్ పాషా, బాలసాని రాజ్ కుమార్, దాసరి ప్రసాద్, అరేపల్లి ప్రణయ్, అలేటి సంపత్, ఎండీ.ఇక్బాల్, ఎండీ.అజ్జు, క్రీడాకారుల స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు, ప్రముఖులు, మిత్రులు రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు కూకట్ల అఖిల్, శ్రీగిరి అకిరానందన్, కాంపల్లి మహాలక్ష్మి ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినాయక మండప నిర్వాహకులకు "బహుమతులు"

కందుల సత్యనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
11వ డివిజన్ వినాయక మండపాలు సందర్శించి చివరి రోజు మొదటి రెండవ మూడవ బహుమతులు



వరంగల్, సెప్టెంబర్ 09 (ప్రజా గొంతుక): గ్రేటర్ వరంగల్ నగరంలో కందుల సత్యనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో అనేక కార్యక్రమాలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు మరియు పిల్లలకు కావలసిన సామగ్రిని అందించడం జరిగింది. వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందించారు. అంతే కాకుండా 11వ డివిజన్ లోని ఎందరినో నిర్భాగ్యులను స్థానికుల సమాచారం మేరకు కందుల సత్యనారాయణ ఫౌండేషన్ నిత్యావసర వస్తువులు మరియు సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరిగింది. నేడు ముఖ్యంగా వినాయక నవరాత్రుల సందర్భంగా కందుల సత్యనారాయణ ఫౌండేషన్ తరుపున వినాయక మండపాలు నిర్వహించే నిర్వాహకులను ప్రోత్సాహ%శీ%చే విధంగా మరియు ఆధ్యాత్మికచింతనను పెంపొందించుటకు గాను ఫౌండేషన్ సభ్యులు తీసుకున్న నిర్ణయం ఏమనగా 11వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఫౌండేషన్ సభ్యులు సందర్శించి వారి కార్యక్రమ వివరాలు పరిశీలించిన పిదప ఫౌండేషన్ సభ్యుల తుది నిర్ణయం మేరకు మొదటి బహుమతి 5000/- రూపాయలు, రెండవ బహుమతి 3000/- రూపాయలు, మూడవ బహుమతి 2000/-రూపాయలుగా ప్రకటించి చివరి రోజున బహుమతులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా నిర్వాహకులకు అందించడం జరుగుతుంది. కేవలం ఆధ్యాత్మిక చింతన పెంచడం కోసం మాత్రమే ఈ నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుల సత్యనారాయణ ఫౌండేషన్ సభ్యులు నాగపూరి పద్మ, పులగం సదానందం, మెడకట్ల సుకుమార్, సూదగోని ఉమ, ఇల్లందుల సుభద్ర, కార్తీక్ సింగ్ ఠాకూర్, గడ్డం రమేష్, చంద్రగిరి నాగార్జున, ముప్పు సతీష్, మొహ్మద్ అల్తాఫ్, మొహమ్మద్ హసన్, నాగారపు క్రాంతి, గాయాల అభి తదితరులు పాల్గొన్నారు.

# పాటలతో నిజాం పాలనను ఎదిరించి భూస్వాముల దాస్థికను ఎండగట్టిన "సుద్దాల"

శివనగర్ తమ్మెర భవన్ లో అమర కళాకారుల సంస్మరణ సభ ముఖ్యఅతిథిగా
ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్
వరంగల్, సెప్టెంబర్ 09 (ప్రజా గొంతుక):



తెలంగాణ ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అమర కళాకారుల సంస్మరణ సభ శివనగర్ తమ్మెర భవన్ లో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల సుప్రియ అధ్యక్షతన జరిగిన అమర కళాకారుల సంస్కరణ సభకు ముఖ్యఅతిధులుగా తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. సుద్దాల హనుమంతు ఒక చేత పెన్ను ఒక చేత నన్ను పట్టి తన ఆట పాటలతో కవిత్వంతో నిజాం పాలకులను ఎదిరించి ప్రజా పోరాటానికి ఒక ఊపును తీసుకొచ్చిన వాడు సుద్దాల హనుమంతు నిజాం పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లో భూస్వాముల దాస్తికను ఎండ కట్టడంలో ఒక్క దిక్సూచిగా పనిచేశాడు. పాటను ఆ విధంగా మలిచి పాలకుల గుండెల్లో గురిపెట్టిన సుద్దాల హనుమంతు పాటలు నిజాం వ్యతిరేక పోరాటం చేస్తున్న విప్లవకారుల పెదాల పైన అలకగా నర్తించేది ఆయన కవిత్వంలో ఆవేశం ఎంతుంది ఆలోచన ఉంటుంది సామాజిక స్పృహ ఉంటుంది సామాజిక స్పృహలో ఆవేశంగా అర్థవంతంగా చేసే ఆలోచనె సుద్దాల కవిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీర గాథలను పాడుతూ.. భార్యాభర్తలు ఇద్దరు గుండాల భూస్వామ్య జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపిన చిన్నబోయిన అప్పన్న కమలమ్మ వారి వీర గాథలను కొనియాడారు. ప్రజా వాగ్గయకారుడు ఎండి నిస్సార్ పండు వెన్నెలలో వెన్నెలలోన పాడేటి పాటలేమాయే అనేక పల్లె పాటలతో ప్రజలను చైతన్యవంతం చేశాడు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీర గాథలను పాడుతూ.. ఎల్లమకంటి శ్రీనివాస్ తన భార్య సుజాత ఉద్యమంలో పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ, ఎండి మున్ని, కోయిల సాంబలక్ష్మి, కలమంచి చిన్న యాదగిరి, అమ్ముడాల సుమలత, బొల్ల వసంత, కుంట శాంతి, ఏనుగుతల లలిత, నీరటి రజిత, ముత్యాల శ్రీలత, దాడి శ్రీ కన్య, కామెర విమల, బొమ్మకంటి స్వప్న, సీనియర్ కళాకారుడు నామోజు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నాదెండ్ల కి ఘనంగా నివాళు లర్పించిన అభిమానులు

ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్



డాక్టర్ నాదెండ్ల కిషోర్ కుమార్ ప్రధమ వర్ధంతిని బోనకల్ లోని స్టేషన్ రోడ్ నందు ఉన్న వారి స్వగృహంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నాదెండ్ల కిషోర్ సేవలను గురించి మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మరియు తెల్లాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ బోనకల్లు చుట్టుపక్కల గ్రామాల రోగులకు ఆయన విశిష్ట సేవలు అందించారని, దాదాపు మూడు సంవత్సరాల పాటు డాక్టర్ గారి సతీమణి అరుణ మెమోరియల్ పేరున నెలనెల హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా వచ్చి బోనకల్లు గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసి సేవ దృక్పథం చాటుకున్నారని , నిగర్వి, ఆజాతశత్రువు అయిన డాక్టర్ గారు మనందరికీ దూరం కావటం చాలా బాధాకరమైన విషయమని విచారించారు. అనంతరం ఆయన అభిమానులు పూలతో డాక్టర్ గారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు పంతు, బంధం శ్రీనివాస్, డాక్టర్ గోపి, ఉప్పర శ్రీను, ఆవునూరి వీరయ్య, రంగ జనార్ధన్, వజ్రాల సత్యనారాయణ, మణిరాజు, వరికల్లు శివ, దొప్పసంజీవులు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, నేరడ పున్నయ్య, భాష, బాజీ షరీఫ్, బంటు ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, బంటు మంగమ్మ, పమ్మి నాగమణి తదితరులు నివాళు లర్పించారు.

# రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వసితులతో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంలో భూములు కోల్పోతున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చౌటుప్పల్, లింగారెడ్డిగూడెం, కుంట్ల గూడెం, మందోళ్లగూడెం నేలపట్ల గ్రామాల భూ నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో కలిసారు.రీజినల్ రింగ్ రోడ్డు కింద భూములు కోల్పోతున్నామని అక్కడ ఉన్న మార్కెట్ రేటు కంటే ప్రభుత్వం ఇచ్చే పరిహారము చాలా తక్కువగా ఉంటుందని శాసనసభ్యుల దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి భూములు కోల్పోతున్న నిర్వాసితుల వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. వీలైనంతగా రైతులకు న్యాయం చేయడానికే పాటుపడాలన్నారు.మార్కెట్ రేటు చాలా ఎక్కువగా ఉందని ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఏ మూలకు సరిపోదని ఎలాగైనా తమకు న్యాయం చేయాలని రీజినల్ రింగ్ రోడ్డు లో భూములు కోల్పోతున్న రైతులు ఎమ్మెల్యే ని కోరారు. నేను రైతు పక్షపాతినని రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి వెనకాడనని చెబుతూనే సాధ్యమైనంతగా ప్రభుత్వంతో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# గణనాధునికి పూజలు నిర్వహించిన వర్కాల వెంకటేశం గౌడ్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సోమవారం రోజునే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని రాజేంద్రనగర్ కాలనీలో గల వినాయకుడి మండపం వద్ద తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ సతి సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కాలనీవాసులు బెల్లం సైదులు కర్తల కిషోర్ జోరీగల్ల శ్రీనివాస్ కత్తి సైదిరెడ్డి సురివి బిక్షం కొంకరి శ్రీనివాస్ బెల్లం శ్రవణ్ బొల్లెమోని మధు బడేటి అజయ్ బాబు యూత్ సభ్యులు బెల్లం యశ్వంత్ సాయి ఆకాష్ సాత్విక్ నాని వరుణ్ చెర్రీ క్రాంతి మణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో హాజరైన మాజీ జెడ్పీటీసీ విశాల

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా మరియు సభ్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖ ఆహ్వానం మేరకు పాల్గొన్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈ సమావేశంలో స్థానిక సంస్థల సభ్యుల సలహాలు సూచనలు కోరారు..



# ఈనెల 27న చలో సికింద్రాబాద్

సంగిశెట్టి క్రిస్టఫర్.
యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 27న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్లో. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉద్యమకారుల కు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున ఉద్యమకారులందరూ సన్మాన కార్యక్రమానికి వందలాదిగా వచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ పిలుపునిచ్చారు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించాలని. ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్ .శ్రీధర్ బాబు .ఎమ్మెల్సీ కోదండరాం. తదితరులు హాజరవుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్. శీలం స్వామి జోగు అంజయ్య గంధ మల్ల. మల్లమ్మ. మంటి రమేష్. తదితరులు పాల్గొన్నారు

# వేతనాల కోసం మిషన్ భగీరథ కార్మికుల ఆందోళన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
కళ్ళకు కాంతలు కట్టి నిరసన చేస్తున్నటువంటి మిషన్ భగీరథ కార్మికులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు, మిట్టగూడెం రథంగుట్ట లో మిషన్ భగీరథ కార్యాలయం వద్ద కార్మికులు నిరసనలు వ్యక్తపరిచారు. పోచంపాడు కంపెనీ వారు 5 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. మిషన్ భగీరథ పోచంపాడు కంపెనీలో పని చేస్తున్న 40 ఎం.ఎల్.డి కార్మికులు ఐదు నెలలు గా జీతాలు రానిపక్షంలో సెప్టెంబర్ 3 నుండి నిరసనలు భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో 8 రోజు కళ్ళకు కాంతలు కట్టుకొని ప్రదర్శన చేసారు, అధికారులు చొరవ చూపి జీతాలు ఇప్పించాలని, లేని పక్షంలో లో నీటిని నిలిపివేసి విధులు బహిష్కరిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మొత్తం కూడా మిషన్ భగీరథ నీరు నిలుపుదల అవుతాయని ప్రజలు చాలా ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని సిఐటియు నాయకులు మిషన్ భగీరథ కార్మికులు ప్రభుత్వ అధికారులను కాంట్రాక్టులను హెచ్చరించడం జరిగింది. వేతనాలు సరిగా రాక బయట అప్పు పుట్టక, కుటుంబపోషణకు ఇబ్బందులు పడుతున్నాం అని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని ఉద్దేశంతో 43,791 కోట్ల బడ్జెట్ తో గత బిఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం ఈ మిషన్ భగీరథ ను ప్రారంభించింది. 16,000 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు.కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.19 వేల జీతం ఇస్తుంటే పోచంపాడు కంపెనీ కంపెనీ, అధికారులు కుమ్మక్కై రూ.13 వేలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు కోరారు.

# టీపీసీసీ అధ్యక్షునికి అభినందనలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9:



తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు గా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టైగర్ మైనంపల్లి హనుమంతరావు గృహంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తో కలిసి అభినందనలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, కరుణాకర్ రెడ్డి, మాధవరెడ్డి,లక్ష్మీ కాంతారావు ,నారా గౌడ్,వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

మున్సిపల్ కో అప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ కో అప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డు నెహ్రూ నగర్ లో వీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేముల వీరబాబు మల్లీశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో మక్కల రవిచందర్, కుంచం బాలు, గుంజ ప్రవీణ్, గుంజ వెంకటయ్య, వేముల మోహన్, వేముల శ్రీను, మక్కల సాయి, రావుల మనోజ్, బత్తుల సాయికిరణ్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి స్ఫూర్తితోనే ఎంతోమంది "రచయితలు కవులు"

ప్రజా కవి కాళోజి నారాయణ జయంతి సందర్భంగా పేదలకు పండ్లు పంపిణీ
ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షుడు, సకల కళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్



వరంగల్, సెప్టెంబర్ 09 (ప్రజా గొంతుక): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సాంస్కృతిక సేన, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం ప్రజా కవి కాళోజీ నారాయణ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా, వరంగల్ బస్టాండ్ సమీపంలో లో ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షుడు, సకల కళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సుధాకర్ ఆధ్వర్యంలో నిరుపేదలకి పండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజీ తన రచనలతో తెలంగాణ యాస బాష ఆస్థిత్వాన్ని ముందుకు తీసుకుపోయి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిని అందించాడు. కాళోజీ స్ఫూర్తి తో తెలంగాణ లో ఎంతో మంది రచయితలుగా, కవులుగా పుట్టుకొచ్చారు. తెలంగాణ మలి దశ ఉద్యమం లో కవులు, కళాకారుల పై కాళోజీ ప్రభావం చాల ఉంది. ప్రత్యేక తెలంగాణ మలి దశ ఉద్యమం లో కళాకారుల పాత్ర చాల గొప్పది కళాకారుల ఆట పాట లేని వేదిక ఆనాడు లేదు యావత్ తెలంగాణ ప్రజానీకం కళాకారులతో ప్రభావితం అయి తెలంగాణ ఉద్యమం వైపు రావడం ఉద్యమం చేయడం జరిగింది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం లో కేవలం కొంత మంది కళాకారులకి ఉద్యోగం కలిపించి అర్హులైన చాల మంది కళాకారులకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసింది. చాలా మంది కళాకారుల బతుకులను ప్రశ్నర్థకం చేసారని వాపోయారు. ఇప్పటి ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగం కలిపించి ఆదుకోవాలని కళాకారులకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు లింగాల ఇమ్మానియాల్, పోలేపాక యాదగిరి ప్రసాద్, గుడికందుల క్రాంతికుమార్, పాలాటి రాజు, పాలాటి రమేష్, వైద్యుల రజితరెడ్డి, కూనమళ్ళ నర్సింహా స్వామి, కట్టయ్య, మైదం సుహాసిని, రజనీకాంత్ తదితరులు కళాకారులు ప్రజలు పాల్గొన్నారు.

# సన్మాన కార్యక్రమం

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి



సోమవారం. రవీంద్రబారతి మిని హాల్లో వల్లూరి ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధకృష్ణ జయంతి సందర్భంగా వివిధ రకాల సమాజ సేవకులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఆలేరు శాసన సభ్యులు విప్ బీర్ల అయిలయ్య , ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్ %ఒఎనూా% యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ని "తెలంగాణ సోషల్ సర్వీస్" అవార్డుతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దైవజ్ఞా శర్మ, %ఒఎనూా% రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ మరియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండ జగన్ పొన్నం ప్రసాద్ అలాగే వివిధ రకాల సమాజ సేవకులు పాల్గొన్నారు.

# బోరునర్సాపురం లో పిచ్చి కుక్కలు సైరా విహారం



మంగపేట // ప్రజా గొంతుక //కురుస్తున్న భారీ వర్షాలతో జ్వరణ బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పిచ్చి కుక్కలు మనోవేదనకు గురిచేస్తున్నాయి.మంగపేట మండలం లోని పోదుమూరు, గంపోనీగూడెం, మంగపేట, బోరునర్సాపురం గ్రామాలలో మతి స్థిమితం లేని కుక్కలు తిరుగుతూ ఆదివారం రోజున పదిమందిని కరవడం వలన్న ఆ ఊరి ప్రజలు ఒక్కసారిగా భయందోళనకు గురైయ్యారు. సోమవారం ఉదయం పోదుమూరి వాసి ఎర్రవుల సమ్మయ్య అతని పనినిమిత్తం మార్కెట్ కి వెళ్తుంటే ఒక్కసారిగా వచ్చి మీద పడి ఎడమ వైపు కాలును గాయపరిచాయి అని లబోదీబో అని మోతుకున్నాడు. ఆదివారం పూట బోరునర్సాపురం లో సోమవారం రోజున మంగపేట లో జరిగిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆ ఉరి ప్రజలు మాట్లాడుకుంటూ భయపడుతున్నారు. ఇకనైనా ఇంకా ఎవ్వరికి హాని చేయక ముందే గ్రామపంచాయతీ అధికారులు చొరవ తీసుకోని ఆ కుక్కలను పట్టి చంపేయాలని కోరుకుంటున్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//షేక్ షాకీర్// హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరం నందు శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను హాలియా చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి చేతుల మీదుగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, 8 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ నాయక్ ,9 వ వార్డు వార్డు కౌన్సిలర్ సలహాదారులు తక్కెళ్ళలపల్లి సైదులు, మరియు కార్యాలయ సిబ్బంది మొత్తం పాల్గొన్నారు

# సీఎంఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో సిఎంఆర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద దాతలు జూపల్లి గణేష్ సరస్వతి దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద దాత గణేష్ మాట్లాడుతూ నవరాత్రులు గణనాధుని పూజ కార్యక్రమంలో పాల్గొనడం,అన్న ప్రసాద కార్యక్రమం మా చేత నిర్వహించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నామని ఆ దంపతులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఎంఆర్ యూత్ అధ్యక్షులు రావుల శ్రీశైలం ప్రధాన కార్యదర్శి సికిలమెట్ల రాఘవేంద్ర కార్యదర్శి సికిలమెట్ల మధు కానుగుల కిరణ్ కోశాధికారి జూపల్లి శివకుమార్ డాకోజి శశికాంత్, వరకాంతం పద్మా రెడ్డి రావుల మహేష్ జూపల్లి జంగయ్య కానుగుల శ్రీధర్ కానుగుల శ్రీధర్ బూషిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, డాకోజి రాజేష్ డాకోజి శ్రీను జూపల్లి విజయ్ డాకోజి రమేష్ చింటుజంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజి గూడెం లో కాళోజీ నారాయణ రావు తెలుగు బాషోదినోత్సవం ఘనంగా నిర్వహించారు .కాళోజీ తెలంగాణ కోసం చేసినటువంటి సేవలు వారి రచనల గూర్చి ప్రధానోపాధ్యాయులు కురెల్ల శ్రీనివాస రావు సవివివరంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు అదే విధంగా హెడ్ మాస్టర్ ప్రోత్సాహంతో పదవ తరగతి చదువుతున్న లక్మిభవాని,నిఖిత కాళోజీ చిత్ర పటం గీసి పలువురిని అబ్బుర పరిచారు బొమ్మ గీసి విద్యార్థులను పాఠశాల హెడ్ మాస్టర్ కురెల్లా శ్రీనివాస రావు స్టాఫ్ సీనియర్ ఉపాద్యాయుల పిఆర్టియు ఉపాధ్యక్షులు మాధవ రెడ్డి,అరుణ,పురుషోత్తమ చారి,విజయ లక్షి,రమేష్ రెడ్డి ,తెలుగు పండిట్ అనిల్ కుమార్ రెడ్డి,దేవేందర్,మహేష్, అభినందించారు.

# కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఘనంగా జయంతి వేడుకలు
ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి, సెప్టెంబర్ 9, 2024:



కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ, ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజారాం, డీవైఎస్ఓ జగన్నాథం, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ సెప్టెంబర్ 9. ప్రజా గొంతుక ప్రతినిధి



మండల కేంద్రం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో సోమవారం రోజున హుండీ లెక్కించగా నాలుగు నెలలకు గాను 60వేల రూపాయల ఆదాయం, కానుకలు వచ్చినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోళ్ల రామచంద్రయ్య , కమిటీ సభ్యులు కంకల కృష్ణయ్య,బత్తిని సహదేవ్, ఎమ్మె మల్లేశం, పబ్బు స్వామి గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, బత్తిని సైదులు గౌడ్, పోలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా - నాగమల్ల శ్రీకర్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్





రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్,గౌరవ అధ్యక్షులుగా ఎం.డి ముజాఫర్,ఉపాధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్య,కోశాధికారిగా గుర్రాల వేణు,సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి రఘుపతి,కార్యవర్గ సభ్యులుగా బొమ్మకంటి వెంకటరమణ,పటేల్ నరేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్,వాసరి రవి యాదవ్,వాసం లింబాద్రి,ఎనుగంటి రవి లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు మరియు సభ్యులు వీరికి అభినందనలు తెలియజేశా రు.

# శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కొడకాంచి శ్రీనివాస్ గౌడ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9:



తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర పి సి సీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మైనాంపల్లి హన్మంత్ రావు,చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ఎలక్షన్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ శివంపేట మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గంకు ఒకసారి వచ్చి సందర్శించి నియోజకవర్గం అభివృద్ధి కి సహకరించగలరు అని వారితో కోరినట్లు కొడాకంచి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మి కాంతం, పాక్స్ చర్మన్ వెంకట్రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, గోమారం మాధవ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ బి శ్రీనివాస్ గౌడ్, ఎం రమేష్, చంది నరగౌడ్,యాత్ కాంగ్రెస్ శ్రీను, ఎస్టి సెల్ తిరుపతి రాథోడ్,యువనాయకులు కే గణేష్ గౌడ్, సూర్యం చౌహన్,కాముని నాగేష్,మెదకు హరిబాబు గౌడ్, ముదగాళ్ల నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 114 ఫిర్యాదులు.కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాగొంతుక ప్రతినిధి కామారెడ్డి. సెప్టెంబర్. 09.24.



ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని మందిరంలో సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొత్తం 114 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో 56 రెవెన్యూ శాఖకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి సీఈవో చందర్, డిపిఓ శ్రీనివాసరావు, డి ఆర్డిఓ సురేందర్, మసూర్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట కట్టుబడి ఉంటాం - ఎమ్మెల్యే బీర్ల

నూతన బస్సు ప్రారంభం – పలువురు ప్రజలు హర్షం
ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు
ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం




ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు సోమవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మండల ఫిషర్ మెన్ కమిటీ చైర్మన్, గ్రామశాఖ అధ్యక్షులు కాశమైన కనకరాజు ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం కుషాయిగూడ డిపోకు చెందిన ఈసీఐఎల్ నుండి తిమ్మాపూర్ వరకు గల ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు గోపాలపురం నాగాయపల్లి బోయిన్ పల్లి గ్రామాల నుండి తిమ్మాపూర్ స్కూల్ కి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలుగా గ్రామానికి బస్సు రాకపోవడంతో తిమ్మాపూర్ నుండి మండల కేంద్రానికి వెళ్లాలంటే అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి బస్సు తెచ్చినందుకు ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఇటీవల మరణించిన దండు కిషన్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మాజీ జెడ్పిటిసి చీరల రాజేశ్వర్ యాదవ్, మర్రి కృష్ణారెడ్డి, రాజు నాయక్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి రామిరెడ్డి మండల నాయకులు వెంకటేష్, మహేష్, బాలకృష్ణ, నాయకులు కృష్ణ, వెంకటేష్, కనకరాజు, పాండు, కృష్ణమూర్తి, బాల నరసింహ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్స్ సన్మాన సభను విజయవంతం చేయాలి

టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే. నరసింహారావు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఈనెల సెప్టెంబర్ 11న హైటెక్ బస్టాండ్ సమీపంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో, ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్స్ గౌరవ సన్మాన సభ ను విజయవంతం చేయాలని టిపిటిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె,నరసింహారావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో సేవలందించిన ఉపాధ్యాయులను గౌరవించేందుకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు, లెక్చరర్లు అధిక సంఖ్యలో హాజరై, ఈ సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మాట్లాడుతూ, “దేశానికి దిక్సూచి, సమాజానికి పునాది రాయి లాగా సేవలందిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులు కొవ్వొత్తిలా కరుగుతూ విద్యార్థులకు విజ్ఞానం అందిస్తున్నారని, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే విధంగా అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరోగ్యశ్రీ, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు అమలు కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు అరకొర వేతనాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులు లేక ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని, ఎటువంటి ఫీజులు లేకుండా వారు ఫ్రీ ఎడ్యుకేషన్ పొందాలని డిమాండ్ చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , జిల్లా విద్యాధికారి కె. అశోక్ కుమార్, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్, ఇతర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బచ్చలకూరి జానయ్య, వీరు సోమరాజ్, వీరన్న, కళ్యాణ్ తదితరులు పాల్గొంటారు.

# గణపతి మండపాల వద్ద కమిటీ సభ్యులు జాగ్రత్త వహించాలి

ఎస్సై ఎస్. వెంకటేష్




ప్రజా గొంతుక ప్రతినిధి కాల్వశ్రీరాంపూర్ : గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఆయా గ్రామాలలో కొలువు దీరిన మండపాల వద్ద కమిటీ సభ్యులు జాగ్రత్తగా ఉండాలని అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండపాల వద్ద ఉన్నటువంటి విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసిన బోర్డులను జాగ్రత్తగా చూసుకోవాలని వర్షాలతో మండపాలు తడిసి ఉండడం వలన విద్యుత్ షాక్ గురికాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా ప్రతిరోజు రాత్రి వేళల్లో నవరాత్రి ఉత్సవాలు ముగిసేంతవరకు జాగ్రత్తలు వహించాలని ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన ప్రజా కవి పద్మభూషణ్ కాళోజి నారాయణరావు

శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:ప్రజా కవి కాళోజి నారాయణరావు 110వ జయంతిని పురస్కరించుకొని శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పిస్తూ, కాళోజి జయంతి పురస్కరించుకుని జిల్లా అధ్యక్షులు డా. పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని, తెలుగు భాషను, యాసను ఎలుగెత్తి చాటిచెప్పిన ప్రజా కవి, పద్మభూషణ్ కాళోజి నారాయణరావు అని బ్రతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందని తెలిపారు. శ్రీ కళా వేదిక ప్రధాన కార్యదర్శి గుండెపురి ఉపేంద్ర చారి మాట్లాడుతూ నిజాం దమన నీతికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టారని, పుట్టుక నీది చావు నీది బతుకంతా సమాజానిదేనని, ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజి మాటలని గుర్తు చేశారు. కన్వీనర్ హమీద్ ఖాన్ మాట్లాడుతూ సాహిత్యం ప్రజలను చైతన్యం చేస్తుందని అలాంటి మంచి సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప కవి కాళోజీ అని నేడు తెలంగాణ యాసకు గౌరవం దక్కడానికి కారకులే కాళోజీ యని, బడి పలుకుల భాష కాదు పలుకు బడుల భాష రావాలని కాళోజి ఆశించేవారని గుర్తు చేశారు. కాళోజి రాసిన నా గొడవ మనందరి గొడవగా స్మరించుకునే చక్కని అవకాశం దొరకడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండెపురి ఉపేంద్ర చారి, జిల్లా కన్వీనర్ ఎస్.డి హమీద్ ఖాన్, జనగామ వీరాచారి, పూసాజు పద్మ , పిల్లి వెంకటేష్, పెరుమళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



ప్రజా గొంతుక/ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండల ప్రజా పరిషత్తు కార్యాలయం సోమవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యం పి ఓ శ్రీమాలిని, పంచాయతి రాజ్ ఏ ఈ చక్రధర్, పర్యవేక్షకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి పలువురు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో చనిపోయిన బాధితులకు న్యాయం చేయాలి

కలెక్టర్ ను కలిసిన బాధిత కుటుంబ సభ్యులు
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



గత వారం రోజుల క్రితం పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద బస్సు లారీ ఢీకొన్న సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పాలకుర్తి చెందిన మహమ్మద్ నసీమా తో పాటు మరో ముగ్గురు మహబూబాబాద్ చెందినవారు చనిపోగా వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడి వారిని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఇదే విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రమాదంలో చనిపోయిన పాలకుర్తి నివాసి మహమ్మద్ నసీమా కుటుంబ సభ్యులు తో కలిసి జనగామ సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా ని కలిసి బస్సులో చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలని వినతి పత్రం అందించారు.దానికి కలెక్టర్ రిజ్వాన్ భాషా సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబానికి ఆదుకుంటామని వారు తెలిపారు.అనంతరం సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ఇట్టి బస్సు సంఘటన జరిగి వారం రోజులైనా ఇప్పటివరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించకపోవడం,కనీసం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి కూడా తెలపకపోవడం చాలా బాధాకరమని అలాగే పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు యశస్విని రెడ్డి బస్సు సంఘటనలో చనిపోయిన పాలకుర్తి వాసి మహమ్మద్ నసీమా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.సిఎం రేవంత్ రెడ్డి ఇట్టి సంఘటనపై స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని,వారికి ప్రభుత్వం నుండి 25 లక్షల ఎక్స్గ్రేషియా,ఇందిరమ్మ ఇల్లు,చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి వారిని ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కరీం,బషీర్,అబ్దుల్లా,అన్వర్,అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు ఎల్లయ్య కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన దుంప ఎల్లయ్య ఈ రోజు ఉదయం మృతి చెందగా విషయాన్ని తెలుసుకొని మృతుని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మరియు మాజీ ఎంపీటీసీ యాస ఇంద్రా రెడ్డి . అనంతరం కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో 5000 రూపాయల ఆర్థిక సహాయం ను మృతుడు దుంప ఎల్లయ్య కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ బీఆరెస్ అధ్యక్షులు కోరే వెంకన్న,మండల బీఆరెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మండల నాయకులు కోరే బిక్షపతి, ఫోన్ లేరా ఎండి. అజీమ్, నాయకులు నాతి రాజు, పంజాల కృష్ణమూర్తి, కొండపల్లి అబ్బసాయిలు,మజ్జిగ రాంబాబు,కొల రవి, పాశం శేఖర్ రెడ్డి,యాస మహేందర్ రెడ్డి,గడ్డం సతీష్, లోడి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం .

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల
ప్రజాగొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ %డ% పీజీ కళాశాలలో తేది 09.09.2024 సోమవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ తేడుకలను నిర్వహించడం చరిగింది. తెలంగాణ ప్రజాకవి స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకోని తెలంగాణ భాషా దినోత్సవం జరిపారు. కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఓదేల్ కుమార్ మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు తెలంగాణ భాషాభివృద్ధికి, సాహిత్య అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్లను కదిలిస్తుందని నారాయణరావు పేర్కొన్నారా? ఆయన తెలిపారు. తెలుగు భాషలోని తెలంగాణ భాషా, యాస్ ఔన్నత్యాన్ని వెలుగులోకి తెచ్చిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని అయన గుర్తుచేశారు. తెలంగాణలోని బానిసత్వాన్ని, నిజాం నిరాకశత్వాన్ని ఎండగట్టిన గొప్ప కలి నారాయణరావు. తెలిపారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ యం.శ్యామల, సహాయ ఆచార్యులు డాక్టర్ కే. రాజేంద్రం డాక్టర్ కే. గణేష్, డాక్టర్ మాధవి, శ్రీమతి ఉమాకరణ్ శ్రీ రాపకుమార్, కిరల్ కుమార్, డాక్టర్ ఇ. రవి, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్. రవిందర్, డాక్టర్ సుష్మా, డాక్చర్ రవి ప్రకాశ్, ప్రశాంత్, అరుణ్ రాజ్, సాలు సుమార్, అనూష, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి
పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్



మంచిర్యాల నియోజకవర్గం / మంచిర్యాల్ టౌన్, సెప్టెంబర్ 9 ( ప్రజా గొంతుక న్యూస్) వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్. (ఐజీ) సూచించారు. మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని చింతపండు వాడ ఏరియా లోని సిద్ధి వినాయక మరియు 100 ఫీట్ రోడ్ లోని అంజనీ పుత్ర గణేశ్ మండపంతోపాటు మరి కొన్ని ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆదివారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని పోలీసులకు సూచించారు. సీపీ గారి వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో ఉప్పలపహడ్ గ్రామంలో గుమ్మడవెల్లి సోమయ్య కుమారుడు గుమ్మడవెల్లి రజినీకాంత్ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి .మల్లయ్య 10,000? ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ తాళ్ళపల్లి రాములు,కురుమ సంఘం మండల నాయకులు చిన్నం శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు గుమ్మిడవెల్లి రామచంద్రయ్య, గుమ్మడివెల్లి మల్లయ్య,గుమ్మిడివెల్లి శివయ్య,గుమ్మడివెల్లి ముత్యం, గుమ్మడివెల్లి మారయ్య, గుమ్మిడివెల్లి నర్సయ్య,గుమ్మిడివెల్లి సురేష్,కొడిమాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో కొరటికల్ గ్రామంలోతెలంగాణ మాతృభాషా దినోత్సవము డాక్టర్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా కొరటికల్ లో కాళోజీ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పూలమాలల ను వేశారు, ,విద్యార్థులు తెలంగాణ మాతృభాష తెలుగు లోని మొదటి అక్షరాల రూపం లో తెలుగు భాష ఆవశ్యకత ను తెలియజేచారు. ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ కాళోజీ ఆలోచనలను , అభ్యుదయ భావాలను సమాజం మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి ,వరప్రసాద్, శ్రీనివాస చారి , అనురాధ ,వెంకటేశం లు పాల్గొన్నారు.

## బీసీలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , తాజా మాజీ వార్డు సభ్యులు పెద్దగాని వెంకటయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట వేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు . బీసీ నాయకుడైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి శాసన మండలి సభ్యులుగా , పీసీసీ అధ్యక్షులుగా నియమించి బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఏ ఐ సి సి పెద్దలకు , పీసీసీ పెద్దలకు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ధన్యవాదాలు తెలిపారు . బీసీ కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు .



# అంత్యక్రియలకు ముదిరాజ్ సంఘం ఆర్థిక సాయం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం



చాపలగూడెం గ్రామానికి చెందిన దారామోని రామచంద్రయ్య ముదిరాజ్ వారి అత్తమ్మ తొంబ సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం తెలుకొని ముదిరాజ్ సంఘ సభ్యులు వారి కుటుంబానికి చాపలగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అదేవిధంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పి మనోధైర్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పేర్కొంపల్లి మొగులయ్య ముదిరాజ్,చిట్టెల ఎంకప్ప ముదిరాజ్,గాదె వెంకటయ్య ముదిరాజ్,గండి భీమయ్య ముదిరాజ్,పేర్కొంపల్లి బాలయ్య ముదిరాజ్,గుంటి యాదయ్య ముదిరాజ్,కోడిమే యాదయ్య ముదిరాజ్,గుంటి నర్సింలు ముదిరాజ్,గండి లక్ష్మయ్య ముదిరాజ్,కొండ రాములు ముదిరాజ్ ,పగిడాల బసప్ప ముదిరాజ్,గండి ఆంజనేయులు ముదిరాజ్,గుంటి సాయిలు ముదిరాజ్,కొడిమే రాములు ముదిరాజ్,మరియు చాపలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ముదిరాజు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి::

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు సెప్టెంబర్ 9:: ములుగు లో సిపిఎం పార్టీ ములుగు మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో కోర్ర రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పది రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలతో ములుగు జిల్లా లో పత్తి పంట, మిర్చి నార్మడులు పూర్తిగా దెబ్బ తినే ప్రమాదం ఉందని, వెంటనే ప్రభుత్వం నష్టపోయిన పంటలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలును ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని ప్రభుత్వ వెంటనే ములుగు మండలంలోని, బొగ్గుల వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని, అంతే కాకుండా ఎటునాగారం మండలంలోని కొండాయి గ్రామం దగ్గర, హై లెవెల్ బ్రిడ్జి గత సంవత్సరం వరదల్లో కొట్టకపోతే ఇంతవరకు దానికి ప్రణాళికల రూపొందించలేదని తాత్కాలికంగా వేసిన ఇనుప వంతెన కూడా దెబ్బతిన్నదని అంతే కాకుండా జిల్లాలో ములుగు, తాడ్వాయి మధ్యల అధిక వర్షాల కారణంగా జలుగలంచ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. అనేక గ్రామాలలో వరదల వల్ల ఇండ్లను సైతం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వము ఏలాంటి సహాయ, సహకారాలు అందించలేదని మళ్లీ ఈ సంవత్సరం కూడా వర్షాలు పది రోజుల నుండి కురుస్తూనే ఉన్నాయని, రహదారులు లేక అనేక గ్రామాలలో బురదలో నడవవలసిన పరిస్థితి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ములుగు జిల్లా ఎక్కువ ప్రాంతం ఏజెన్సీ ప్రాంతంగా ఉన్నదని, ఇలాంటి విపత్కర పరిస్థితులు మళ్లీ వస్తే ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలో అనే ప్రణాళిక కూడా నిర్మించలేదని ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అవుతున్న పరిస్థితులు మనం చూస్తున్నామనీ, రాబోయే రోజులలో ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వము ముందస్తు ప్రణాళికను రూపొందించాలని, నష్ట పోయిన రైతులను ప్రజలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, పార్టీ మండల కార్యదర్శి, ఎండి గఫూర్ పాషా, మండల కమిటీ సభ్యులు, గుండబోయిన రవి గౌడ్, రత్నం ప్రవీణ్, జన్ను దేవేందర్, రూప్ సింగ్, ధబకట్ల శోభన్, మస్కుర్తి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 18 నెలల్లో మంచిర్యాలలో కార్పొరేట్ స్థాయి వైద్యం

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం సోమవారం శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో ఇన్ వార్డు, అవుట్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారి దగ్గరకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వైద్య సేవలు బాగున్నాయా మందులు ఇస్తున్నారా సిబ్బంది పని తీస్తూ బాగుందా అంటూ ఆరా తీశారు. వైద్యులు, సిబ్బందిని కలిసి వారికి ఎదురవుతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిపై నమ్మకంతో వచ్చే నిరుపేదలకు ఉన్నతమైన అన్ని రకాల వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహించవద్దని సూచించారు. ఆసుపత్రి మొత్తం కలియ తిరుగుతూ పరిస్థితి ని గమనించారు. త్వరలోనే కార్పొరేట్ స్థాయిలో వైద్యం మంచిర్యాలలో నూతన ఆసుపత్రుల నిర్మాణంతో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు ఇక్కడే లభిస్తాయని హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లకుండా అదే స్థాయిలో ఇక్కడ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు ఉంటాయని ఆయన తెలిపారు. వచ్చే ఏడాదిన్నరలో ఐబీ స్థలంలో ఆసుపత్రి భవనం ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఆరంభమైతే మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్ , పొరుగున ఉన్న మహారాష్ట్ర నుంచి మంచిర్యాల ఆసుపత్రికి వైద్యం కోసం వస్తారని చెప్పారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ సుదూర ప్రాంతాలకు ఎవరు వెళ్లె పరిస్థితి రాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ ఆసుపత్రిలో సమస్యలు ఉన్నప్పటికీ వైద్యులు సిబ్బంది వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అని పేర్కొన్నారు కాంగ్రెస్ నాయకులు డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ గా డా,, పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి

జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇంచార్జ్ సూపర్డెంట్ గా పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వనరులతోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని భవిష్యత్తులో ఉన్నత అధికారుల దృష్టికి ఈ హాస్పటల్ లో నెలకొన్న సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్పటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేము మా సిబ్బంది పని చేస్తామని దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం హుజరాబాద్ ప్రభుత్వ హాస్పటల్ లో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నానని కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇంచార్జ్ సూపర్డెంట్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు..

# గుంత తీచారు మర్చిపోయారు

ప్రమాదకరంగా మారిన మిషన్ భగీరథ గేట్ వాల్
ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదాచారులు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో కూరగాయల మార్కెట్ కు వెళ్లే దారిలో మున్సిపాలిటీ మిషన్ భగీరథ పనుల నిమిత్తం గేట్ వాల్ మార్చడానికి గుంత తీశారు. కానీ మళ్లీ వాల్లు సెట్ చేయలేదు. తీసిన గుంత పూర్చకపోవడంతో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు మొత్తం రోడ్డుపైన చేరి వాహనదారులు పాదాచారులు వెళ్లడానికి వీలు లేకుండా తయారయింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

# ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిప్రధాయులు:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 9: ప్రజాకవి కాళోజీ స్ఫూర్తి ప్రదాయులని, వారి రచనలు అనేక మందిని చైతన్యం వైపు నడిపించాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజీ చిత్ర పటానికి, పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలను చైతన్యపరిచే విధంగా కాళోజీ అనేక రచనలు చేశారని, తెలంగాణ భాషయాసనును వ్యాప్తి చెందే విధంగా ఆయన రచనలు ఉండేవని గుర్తు చేసారు. రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కాళోజీ గారి రచనలు ఎంతో దోహద పడ్డాయని, తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతి ధ్వనిగా కాళోజి నీ కొనియాడ తారని, రాజకీయ చైతన్యాల సమాహారమని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన ప్రజావాదిగా ఆయన గుర్తింపు సాధించుకున్నారని, ప్రజల ప్రతి పోరాటంలో సాహిత్య పరమైన సహకరం అందించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపం వద్ద అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని గాంధీనగర్ గణపతి మండపం వద్ద పట్టణానికి చెందిన వార్త దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు జ్యోతి యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు . మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ లు గణపతిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం గాంధీనగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మేర్గు యాదగిరి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమాల అరుణ బాబురావు, మేడి శ్రీనివాస్, కామణి వెంకన్న, మేడి శ్రీధర్ , సామల రాజేంద్రప్రసాద్, చిలగాని సందీప్, అనుమాల సూరజ్ , కామని శ్రీకాంత్, దేవరకొండ మణిదీప్, గుంటి సాయి, బొమ్మ సాయి, తుమ్మ నిశాంత్, ఆషాడపు క్రాంతి, సముద్రాల విష్ణు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెలిమానస్ కార్యక్రమం .

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెలిమానస్ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ ,ముఖ్యఅతిథి సుల్తానాబాద్ ఎస్సై కే వేణుగోపాల్ పాల్గొన్నారు. స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.విక్రమాదిత్య లెక్చరర్స్ పాల్గొని విద్యార్థులకు మానసిక సమస్యల నిర్మూలన మత్తు పదార్థాల నివారణ పై అవగాహన కల్పించారు.ఎస్ఐ కే వేణుగోపాల్మాట్లాడుతూ ,యువత తెలిసి తెలియని భ్రమల్లో ఒక అలవాటుగా మార్చుకొని మత్తు పదార్థాలైన గంజాయి,కొకైన్, బ్రౌన్ షుగర్ మొదలగు వాటితో పాటు సిగరెట్,గుట్కా లాంటి పొగాకు పదార్థాలను మద్యాన్ని సేవిస్తూ వాటికి బానిసలుగా మారుతున్నారు. వీటిపట్ల జాగ్రత్త వహించి అవగాహన కల్పించుకొని దూరంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యువత మనోధైర్యాన్ని కోల్పోకుండా మానసిక సమస్యల బారిన పడకుండా ఏవైనా సమస్యలు వస్తే మనోనిబ్బరం తో కౌన్సిలర్స్ ,మానసిక వైద్యులను సంప్రదించి పరిష్కరించుకోవాలని తెలిపారు

## తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో స్వరాన్ని సైరన్ గా కలాన్ని కాహళిగా మార్చిన, పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని ప్రకటించిన తెలంగాణ ధిక్కారం కాళోజీ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పారా మెడికల్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, నాగయ్య, దుర్గయ్య,జ్యోతి,హరి,చారి అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

# టీఎస్ఐఐసీ కాలనీ లో గణేష్ నిమర్జణ వేడుకలు

కుత్బుల్లాపూర్ ప్రజాగొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డిపో సమీపంలో ఉన్న టీఎస్ఐఐసీ కాలానీలో "మణికంఠ ఫైర్ ఏజెన్సీ" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహ నిమర్జణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కరుణాకర్,శ్రీధర్, రామకృష్ణ, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మిత్రులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేసారు.

# గురుకుల విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించండి.

టి. జి.పి. ఏ. రాష్ట్ర కమిటి డిమాండ్..
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సోమ వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, జనరల్ గురుకులాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థిని విద్యార్థుల సమస్యలపై పత్రికా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మోతుకూరు యాదయ్య మాట్లాడుతూ గురుకులాల సమస్యలను పరిష్కరించాలనీ,బోధన,బోధ నేతర సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలనీ, పార్ట్ టైం టీచర్లని క్రమబద్ధీకరణ చేసి సీఆర్పీగా నియమించాలనీ కొరారు.పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ పెండింగ్ జీతాలు, కాంట్రాక్ట్ బిల్లులు వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.నాణ్యమైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనము, మెరుగైన వైద్యం మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అందించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఎ) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గుకులాలలో చదివే విద్యార్థుల మరణాలను అడ్డుకట్ట వేయాలని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బోధన సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలనీ , పార్టైమ్ టీచర్లని క్రమబద్ధీకరణ చేసి కాంట్రాక్ట్ టీచర్లుగా నియమించాలనీ ,నాన్ టీచింగ్ విభాగంలో వార్డెన్ డిప్యూటీ వార్డెన్ హెల్త్ సూపర్వైజర్ ఇద్దరు వాచ్మెన్ ముగ్గురు చొప్పున నియమించాలనీ కోరారు.పెంచిన మెనూ క్యాటరింగ్ చార్జీలు ఇంతవరకు అమలుకు నోచుకోక పోవడం బాధాకరం అనీ మండి పడ్డారు.విద్యార్థులు ఆత్మహత్యలకు గురికాకుండా అవగాహన కార్యక్రమాలు అర్హులైన సకాలాజీ ఉపాధ్యాయులే నిర్వహించాలనీ తెలిపారు.పది నెలలగా గురుకులాల్లో రకరకాల కారణాలతో చని పోయిన విద్యార్థులకు ప్రభుత్వం పది లక్షల ఎక్స్గ్రేషియా , వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్ర్యమంలో రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొంద్ర లావణ్య మరియు సభ్యులు యాకయ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితబంధు రెండవ విడత నిధులు వెంటనే మంజూరు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఇల్లంతకుంట మండలంలో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద వినూత్న నిరణసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గత 9 నెలలుగా దళితబంధు నిధుల కోసం అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం మాత్రమే ఏలాంటి చెలనం లేకుండా మూడు కోతుల లాగా వ్యవహరిస్తుంది మా దళితబంధు బాధితుల బాధ ఈ ప్రభుత్వనికి కనబడుతలేదా వినబడుతా లేదా దీనిపై స్పందించడానికి మాటలు రావడం లేదా అనే విదంగా మూడు కోతుల బొమ్మలను ప్రదర్శన చేస్తూ మోకాళ్లపై మొఖరిస్తూ ప్రభుత్వన్ని వేడుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దళితబంధు రెండవ విడత నిదులను వెంటనే మంజురు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం లేని పక్షములో నియోజకవర్గంలోని దళితుల అందరం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలు చేసి ప్రభుత్వన్ని ఎండాగట్టే దిశగా ముందుకెళ్తాము అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, ఆకాష్, బిక్షపతి, రక్షిత్, రాకేష్,ప్రవీణ్, సరిత, అర్జున్, తదితరులు పాలొగొన్నారు.

# ఘనంగా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్



ప్రభుత్వ జూనియర్ కళాశాల సుల్తానాబాద్ లో తెలంగాణ ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ కళాశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ భాష,యాసను తన రచనల్లో వ్యక్తపరిచి స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించాడని,మనిషి యొక్క బతుకును ఆధారం చేసుకుని రాసిన కాళోజి కవిత్వం రాజకీయ,సాంఘిక చైతన్యాన్ని నింపిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో వ్యాసరచన,ఉపన్యాస,కవితల పోటీలతో పాటు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

# మోడల్ స్కూల్లో పాత ఏజెన్సీ నే కొనసాగించాలి సిఐటియు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్గొండ జిల్లా



నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న పాత ఏజెన్సీ నే యధావిధిగా కొనసాగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులయూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ, తిప్పర్తి సిఐటియు మండల కన్వీనర్ భీమ గాని గణేష్లి లు డిమాండ్ చేశారు.సోమవారం తిప్పర్తి మోడల్ స్కూల్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు కార్మికులు అనేక వడి దుడుకులను ఎదుర్కొని బిల్లులు సకాలంలో వచ్చిన రాకున్నా అప్పులు తెచ్చిపెట్టి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందిస్తూ వచ్చారని అన్నారు.కానీ మోడల్ స్కూల్ లో వంట వండటానికి ఎలాంటి వంట షెడ్లు లేకపోవడంతో ఆరుబయట వంట చేయడం వలన గాలికి మంట సరిగా తగలక కొన్ని సందర్భాలలో వంట పలుకులుగాను మరికొన్ని సందర్భాల్లో మెత్తగాను కావడం వలన వంట షెడ్డు లేక ఇదంతా ఇబ్బంది అవుతుంది అని కార్మికులు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరహారికి కి చెప్పినందుకు నన్నే ప్రశ్నిస్తారా అని కక్షగట్టి మిమ్ములను ఎలాగైనా తొలగిస్తానని అనేకమార్లు బెదిరిస్తూ సమాచారం లేకుండా ఈ నెల ఒకటో తారీకు వంట చేయకుండా ఆపడం జరిగిందని అన్నారు. పోలీస్ వారిని పెట్టి కార్మికులను అనేక ఇబ్బందులకు , భయాందోళనలకు గురి చేశారని అన్నారు. వెంటనే సదరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నరహరి పై చర్య తీసుకొని కార్మికులను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పోలగాని పద్మ,పల్లె సైదమ్మ,దారమళ్ళ స్వప్న,చెడుపల్లి కౌసల్య,గౌతమి, వంగూరి ఇంద్ర, పల్లె లావణ్య తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం ఆశాలకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలి సిఐటియు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా



బి ఎల్ ఓ డ్యూటీలను రద్దు చేయాలిసిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అప్పటివరకు 26వేల కనీస వేతనాలు ఇవ్వాలని ,పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలో ఆశాలకు వేస్తున్న బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు డిఎం%డ%హెచ్ఓ ఆఫీస్ సూపరిండెంట్ లకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వీరికి మాత్రం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45,46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలని,ఎన్ హెచ్ ఎం ను ప్రభుత్వ ఆరోగ్య శాఖగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల కు బి ఎల్ వో డ్యూటీ ల నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇప్పటికే అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశలకు ఈ పనులు పక్కకు పెట్టి బిఎల్ ఓ లుగా డ్యూటీ వేయడం తగదని అన్నారు. అనేక ప్రాంతాల్లో విష జ్వరాలు వర్షాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురై తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే ఆ పనులు చేయించకుండా బిఎల్ఓ డ్యూటీలు వేసి ఆశాలను ఇబ్బంది పెట్టడం సరికాదని విమర్శించారు. వెంటనే బిఎల్ఓ డ్యూటీ లో రద్దు చేయాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా,రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎగ్జామ్ పెట్టి నిర్ణయాన్ని రద్దు చేయాలని,ప్రసూతి సెలవులు కల్పిస్తూవెంటనే సర్కులర్ జారీ చేయాలన్నారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,యూనియన్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ లు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్టర్ ను తొందరగా ప్రింట్ చేసి ఆశలకు అందించాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలన్నారు. ఆశాలకు పారితోషకాల గైడ్ లైన్స్ కు భిన్నంగా ఏ ఎన్ సి తదితర టార్గెట్స్ ఎక్కువ కేసులు నమోదు చేయాలని ఆశాలను వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు టీ పార్వతమ్మ, ఎన్ పూలమ్మ, చింత వజ్రమ్మ, సుజాత, ప్రేమలత వీరభద్రమ్మ అనురాధ షమీమ్ గోపిక శోభారాణి, సిహెచ్ జానకి తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో కాలోజి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంత అధ్యాపకులు సాహిత్య వేత్త, తత్వవేత్త, కవి, రచయిత ఎస్ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అతిథులుగా హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమలేష్ గౌడ్, మరియు ఎస్ఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సీఐ తిరుమల గౌడ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉంది అని హుజురాబాద్ టౌన్ సిఐ జీ తిరుమల్ గౌడ్ పేర్కొన్నారు. యువత పెడదారిన పడకుండా డ్రగ్స్ మాఫియాను అంతం చేయడం కోసం ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు గురువులు చెప్పే మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఆడవాళ్లపై జరిగే అకృత్యాలను ఆపాలంటే కేవలం ఆ మహిళా విద్యార్థుల వల్ల సాధ్యపడుతుందన్నారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహిత్య వేత్త ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని, తెలుగు వెలుగులలో అక్షరాల వడివడిలో తెలుగు భాష సాహిత్యంలో చదువులో ప్రతి విద్యార్థి శ్రద్ధ చూపాలని అన్నారు. కవులు, రచయితలు మేధావులు వారి రచనలు చదవడమే కాకుండా వారి ఆలోచన విధానాలను అవలంబించాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పునాదులని, నిక్కచ్చిగా వివరించారు. తల్లిదండ్రుల గొప్పతనం, గురువులకు గొప్పదనం విద్యార్థులకు అలవోకగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, తెలుగు అధ్యాపకుడు, కవి, గాయకులు మేకల నవీన్ కుమార్, అధ్యాపకులు తిరుపతి, భద్రయ్య, రమేష్, అనిల్, వేణు, వెంకటేష్, స్వామి తోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపుంజుల వాగు వరద ఉద్రితిని పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సుమతి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కోడిపుంజుల వాగు వరద ఉద్రితను పినపాక ఎమ్మెల్యే పరిశీలించారు.కోడిపుంజుల వాగు ఉధృత వలన నష్టపోయిన పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దివిస్ కంపెనీ నుండి ఆరెగూడెం గ్రామం రైతులను, ప్రజలను కాపాడాలి

పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
/ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దివిస్ కంపెనీ నుండి వెలువడే విషవాయువు, వ్యర్థ రసాయనాల నుండి ఆరెగూడెం గ్రామ రైతులను, ప్రజలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే కు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ దివిస్ కంపెనీ యాజమాన్యం చట్ట విరుద్ధంగా కంపెనీ ఆవరణలో వందల ఫీట్ల లోతు వందలాది బోర్లు వేసి కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలను బోర్లలోకి పంపడంతో వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి ఆరెగూడెం గ్రామంలోని మొత్తం వ్యవసాయ భూమిలోని భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్నారు. సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గత నెలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నీళ్లను పరీక్షల కోసం ల్యాబ్ కు పంపుతున్నామని చెప్పి నేటికీ ఏం జరిగిందో తెలుపలేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న దివిస్ కంపెనీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలుషితమైన నీళ్లను పశువులు తాగి చనిపోతున్నాయన్నారు. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీళ్లను కొనుగోలు చేసి పశువులకు తాపుతున్నారన్నారు. మహిళలకు, గేదెలకు గర్భం నిలుస్తలేదన్నారు. ఈ నీటితో స్నానం చేసిన మనుషులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. వేసిన పంటలు మాడి మసైపోతున్నాయన్నారు. ఎన్నిసార్లు బాధిత ప్రజలు దివిస్ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి యాజమాన్యం దురుసుగా మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి, ఏం చేసుకుంటారో చేసుకోండని దబాయిస్తున్నారన్నారు. ఇట్టి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన మంత్రులు స్పందించి ఆరెగూడెం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, క్షేత్రస్థాయిలో ఆరెగూడెం గ్రామానికి వచ్చి కలెక్టర్ పరిశీలించాలని కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, నాయకులు గంగదేవి సైదులు, బబ్బురి పోశెట్టి, మాయ కృష్ణ, రాగీరు కిష్టయ్య, మచ్చ భాస్కర్, పల్లె మధుకృష్ణ, యాట బాలరాజు, పల్లె శివ, ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, కస్తూరి శంకరయ్య, బోయ యాదయ్య, బోదాసు వెంకటేశం, హెూటల్ మారయ్య, బందెల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16,వ ఆర్థిక సంఘం సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



16.వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ అనగార్య తెలంగాణ రాష్ట్ర పర్యటన నిమిత్తం సోమవారం హైదరాబాద్ కు రావడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ సమస్యలను తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలియజేశారు. దేశంలోనే అవార్డులకు తెలంగాణ పురపాలికలు,కార్పొరేషన్లు నిలయలంగా మారాయని 50%శాతానికి పైగా పట్టణీకరణ జరిగిందని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక నిధులు వచ్చేలా చూడాలని కోరారు, పురపాలక పనులలో జీఎస్టీని మినహాయింపులు ఇవ్వాలని జిఎస్టి వల్ల కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని అభివృద్ధి కుంటుపడుతుందని ఈ సందర్భంగా కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు ప్రస్తుతం ఉన్న ఎస్ఎస్ఆర్ రేటు కనుగుణంగా పెంపుదల చేయాలని ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుందని అలా కాకుండా ప్రస్తుతం ఉన్న జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయించాలని విన్నవించారు. ఈ సందర్భంగా ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యారు ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ధాన కిషోర్ సిడిఎంఏ గౌతం, పలువురు మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 12 వరకు భారీ వర్షాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో ఈనెల 12 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే ఆదిలాబాద్, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## కబ్జాకు గురైన భూమిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట లోనీ సర్వే నెంబర్ 887లో తుడి రవిచంద్రబాబు (అలియాస్) రవి చందర్ రెడ్డి 2008వ సంవత్సరంలో తనకు ప్రభుత్వం ఇచ్చిన 102 గజాల భూమికి, అదనంగా 110 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రేకుల షెడ్డు నిర్మాణం చేసి 2009 సంవత్సరంలో అప్పటి జమ్మికుంట గ్రామ కార్యదర్శి సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి నిర్మాణా అనుమతి పత్రాలను సృష్టించుకుని ఇంటి నెంబర్.2-7-54/ఏ /డి పొందాడు. అట్టి 110 గజాల సుమారు 15 లక్షల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకోవాల్సిందిగా, అదేవిధంగా తప్పుడు దృవపత్రాలతో ప్రభుత్వ భూమిని, ఆక్రమించుకొని ఇంటి నెంబర్ పొందిన రవిచంద్ర బాబు అలియాస్ రవిచంద్ర రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాల్సిందిగా ప్రజావాణిలో కలెక్టర్ కి గూడెపు వంశీకృష్ణ ఫిర్యాదు చేయడం జరిగింది.

## దూరవిద్యలో.బిఏ, బీకాం, బాస్సి కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ దూరవిద్యలో.బిఏ, బీకాం, బాస్సి కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ చార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఓదెలు కుమార్, కో అర్డినేటర్ డాక్టర్ కె రాజేంద్రం తెలిపారు. సెప్టెంబర్ 30 వ తేదిన వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ద్వివ, తృతీయ సంవత్సరం చదువుమన్న వారు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. సమాచారం కోసం 7382929775 నంబరుకు సంపదించాలని సూచించారు.

## హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం.రేగా

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంపపెట్టు.ఎమ్మెల్యేల అనర్హత ఫిటీషన్‌ల పై తెలంగాణ హైకోర్డు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్డు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టు. తెలంగాణ హైకోర్డు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యం. రేవంత్ రెడ్డి ,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రశ్నించే మరొక అవకాశం ఉప ఎన్నికల రూపంలో ప్రజలకు వస్తుంది. అని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు.

## ప్రభుత్వ ఐ టి ఐ లో వాక్ ఇన్ ప్రవేశాలకు దరఖాస్తులు...

ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లా లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, పెద్దపల్లి నందు ఆగష్టు 2024-25 వ విద్యా సంవత్సరం మిగిలి ఉన్న సీట్ల కొరకు వాక్ ఇన్ ప్రవేశాలకు దరఖాస్తులు సెప్టెంబర్ 05 నుండి 20 ఉదయం 11.00 వరకు అభ్యర్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ ( %ఘట్.వశ్రీఖఅస్త్రుఖఇ.స్త్రశీజ.ఱఅ%) నందు దరఖాస్తు చేసుకోగలరు . ముందు విడతలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆప్షన్స్ ఎంచుకొని నేరుగా ఒరిజినల్ సెర్టిఫికేట్స తో హాజరు కాగలరు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫామ్ మరియు ఒరిజినల్ సెర్టిఫికేట్స తో తేదీ 11-09-2024 నుండి 20-09-2024 వరకు ప్రతి పని రోజున 11.00 గంటల లోపు ప్రభుత్వ ఐ.టి. ఐ. పెద్దపల్లి నందు హాజరుకాగలరు.కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియపరిచినారు.గమనిక- ప్రతి రోజు సీట్ల వేకన్సీని బట్టి తదుపరి రోజు వాక్ ఇన్ ప్రవేశాలు జరుగుతాయి.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనేందుకు వాలంటీర్ల ఎంపిక శుక్రవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ పోటీల్లో టీజీ ఎంఎస్ %డ% జూనియర్ కాలేజ్ గుర్రంపోడు విద్యార్థి కటికర్ల అంజలి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక అయింది. కర్ణాటక రాష్ట్రంలో ఈనెల 17 నుండి 23 వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొననుంది. ప్రిన్సిపల్ అపర్ణ అంజలిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భర్తకి కరుణాకర్ ని అభినందించారు. జాతీయస్థాయిలో తెలంగాణ సత్తా చాటాలని సూచించారు

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ఆర్థికంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని ఎం ఎస్ ఎం ఈ అడిషనల్ డైరెక్టర్ దశరథం అన్నారు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం పై పెద్దపల్లిలోని అమర్ చండ్ కళ్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వకర్మ యోజన పథకానికి 18 కులాలు లకు చెందిన వారు అర్హులన్నారు అనంతరం జిల్లా పరిశ్రమల అధికారి మధుసూదనా చారి మాట్లాడుతూ. ఈ పథకంలో మొదటి విడతలు రూపాలు లక్ష రెండో విడతలో రూపాలు 2 లక్షలు చెల్లిస్తారు అర్హులకు శిక్షణలో రోజుకు రూపాయలు 500 చొప్పున వృత్తి అందజేస్తారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పినారు పెద్దపెల్లి డిస్ట్రిక్ట్ ఎం ఎస్ ఎం ఈ ఎన్జీవో తాజ్ మస్తాన్ ఖాన్ ఈ కేంద్ర ప్రభుత్వ పథకాన్ని సద్విని చేసుకోవాలని పిలుపునిచ్చారు కుల వృత్తి వారు ఐదు రోజుల ట్రైనింగ్ తప్పకుండా తీసుకొని వాళ్ళ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవాలి అనీ కోరారు ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి శ్రీనివాస్ ఎక్స్ ఎంపీటీసీ,మరియు మున్సిపల్ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, బిమోజు సురేందర్, బొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి అశోక్, పవన్, దేవరకొండ రాజు,గుడి కందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమావతి పేట్ పెద్ద చెరువు కబ్జా నుండి కాపాడాలి

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకురావడం జరిగింది అప్పుడు ఉన్నటువంటి అధికారులు ఈ యొక్క చెరువుని ఎక్కడ కూడా ధరణిలో కనిపించకుండా చేయడం జరిగింది. పెద్ద చెరువు సర్వే నెంబర్స్:81,82,83,84,85,87,88,89,90,239, మొత్తం ఎఫ్ టి ఎల్ లో ఉన్నవి. చెరువుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్స్: 41,42,43,44,65,78,86,91,330, లలో 30 మీటర్ల వరకు బఫర్ జోన్ లోకి వస్తాయి. హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, అధికారులు మాత్రం ఈ యొక్క చెరువును పట్టించుకోవడం లేదు పక్కనే పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు కొత్తగా ఒక బడా సంస్థ నిర్మాణాలు నిర్వఇస్తున్నారు. 2021 సంవత్సరంలో అప్పచెరువు తెగి నీళ్లన్నీ ఈ యొక్క చెరువులోకి రావడం జరిగింది. అప్పుడు నిండుకుండలాగా ఉన్న చెరువుని మట్టి పోసి పెద్ద పెద్ద అపార్ట్మెంట్లను కట్టడానికి నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ యొక్క చెరువు ని సర్వే చేసి ఎఫ్ టి ఎల్ మరియు బఫర్ జోన్ గుర్తించాలన్నారు. బఫర్ జోన్ లో కటే భవనాలను అపాలని అధికారులను కోరడం జరిగింది.

# తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు.

జడ్పీహెచ్ఎస్ దొంతి ఉన్నత పాఠశాలలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా దొంతి ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించారు. పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ్రతుకు దేశనిది అని కాళోజీ చెప్పిన మాటలు గుర్తు చేశారు.అలాగే బ్రతకడానికి ఎన్ని భాషలు అయినా నేర్చుకోవాలని కానీ మాతృభాష నీ విస్మరించవద్దనిఅన్నారు.ఈ కార్యక్రమాన్ని తెలుగు భాష ఉపాధ్యాయులు లలిత మేడం విజయవంతంగా నిర్వహించారు.అలాగే విద్యార్థులకు పద్యాల పోటీలు అలాగే చిత్రలేఖనం పోటీలు అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.విద్యార్థులకు బహుమతులు కూడా అందచేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా ఉపాధ్యాయులు,రమేష్,అరుణ,వేణుగోపాల్,గౌరీశంకర్,మాలతి,శారద,పద్మ విజయ..వెంకటేష్..శ్రీనివాస్ రాంరెడ్డి%ఎ%పాల్గొన్నారు

# కాళోజీ కృషి మరువలేనిది

అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ..సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు.సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు.

# టిపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం.

శివంపేట మండల బాధ్యులు సంతోష్ కుమార్ , నారాయణ గౌడ్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 9:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో టి పి టి ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివంపేట మండల బాధ్యతలను వరిగంటి సంతోష్ కుమార్ గుప్తా కు నారాయణ గౌడ్ కు మరియు ఎం సింహంకు మండల బాధ్యతలు అప్పగించారు. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి మరియు రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకువెంటనే పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని మరియు సిపిఎస్ రద్దు చేయాలని అదేవిధంగా 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని టి పి టి ఎఫ్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిసిన




ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే %శ్రీ
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ మల్లు రవి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి తదితరులు అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రజాపద్దుల చైర్మన్ గా నియామకమైనందున శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మల్లు రవి.

## లైన్స్ క్లబ్ బాలనగర్ ఆధ్వర్యంలో దొంతి ప్రభుత్వ పాఠశాలకు 8ఫ్యాన్లు అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 9 :

లయన్స్ క్లబ్ బాలనగర్ ఇలైట్ కార్యదర్శి అవధూత పాండురంగం 8ఫ్యాన్ లు దొంతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 8ఫ్యాన్లు లయన్స్ క్లబ్320-బి డీజీ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా హెచ్ఎం రవికి అందించారని వైద్య రత్న, ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ బాలనగర్ ఇలైట్ జోన్ ఛైర్పర్సన్ డాక్టర్ విశ్వనాథ్ సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ అధ్యకుడు దేవరాజ్ తెలిపారు. క్లబ్ సెక్రటరీ పాండురంగం, డాక్టర్ చంద్రశేఖర్, గోపినాథ్, క్లబ్ కోశాధికారి వాసు శంకర్, డాక్టర్ సులేఖ, దీపారాణి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, జడ్ సీ శంకర్, సీఏ.కిషోర్, ఆనంద్ బాబు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీనివాసరెడ్డి మా మొర ఆలకించండి మహాప్రభో.

సిపిఐ నేత మారిశెట్టి వెంకటేశ్వరరావు!!
ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ కాలనీలో సిమెంట్ రోడ్డు లేక పోవడం వలన కాలనీ లోని పిల్లలు, వృద్ధులు, మహిళలు రోడ్డు మీద నడవలేని స్థితిలో ఉందని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. రోడ్డు వరినాట్లు పెట్టటానికి గొర్రు తోలి సిద్ధంగా ఉన్నట్లు తయారు అయిందని అన్నారు. మా కాలనికి రోడ్డు కావాలని గతంలో మంత్రి కి మెమోరండం కూడా ఇచ్చియున్నాము. కనీసం మోటార్ సైకిల్ కూడా నడవడం లేదని అన్నారు. మండల అధికారులు, మంత్రి కలుగజేసుకుని మాకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయించగలరని కోరుతున్నాము. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకుమాని మల్లీకార్జన్, బిసి నాయకులు గుడిమెట్ల శ్రీనువాసరావు, బడుగు మాధవరావు,ఈడబోయిన వెంకన్న, దొండా వెంకన్న, గుగులోతు స్వామినాయక్,భూక్యా బాలాజి, మహిళలు మారిశెట్టి విజయదుర్గ, రమణమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం రాజీనామా చేసి, రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన గొప్ప నాయకుడు పోరిక గోవింద్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్,ములుగు.



ములుగు సెప్టెంబర్ 9: కెసిఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం మొదలు పెట్టిన నాటి నుంచి, తెలంగాణ సాదనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా లక్ష్యంగా ఉద్యమం చేసిన ఉద్యమ కారుడు గోవింద్ నాయక్ అని, తెలంగాణ ఉద్యమం లో బైరెడ్డి భగవాన్ రెడ్డి, బండి శ్రీనివాస్ మీ మొఖం ఏడ కనబడలేదనీ అలాంటి మీరు, తెలంగాణ ఉద్యమకారులను విమర్శించే స్థాయి మీదా అని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యాగం చేసి ఉద్యమంలో పాల్గొని ఉద్యమించాడు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మీరు ఏం త్యాగం చేశారో ఒకసారి మీరు ఆత్మ విమర్శన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానం చేసుకున్న తల్లి సోనియామ్మ కు బలిదేవత అని బిరుదు ఇవ్వండని, ఆనాడే రేవంత్ రెడ్డి చెప్పాడనే విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యమ కారులను తిడితే మీ స్థాయి పెరుగుతుందనీ అనుకొని, ఉద్యమం చేసిన ఉద్యమ నాయకుల మీద అసత్యపు ప్రచారాలు చేస్తూ, విమర్శలు చేస్తే మీ రాజకీయ ఎదుగుదలను దృష్టిలో పెట్టుకొని ఇలా నిందలు వేయడం సమంజసం కాదని హెద్దేవా చేశారు.ములుగు ను జిల్లా చేసింది కెసిఆర్ అని,ములుగు గ్రామ పంచాయతీ ని మున్సిపాలిటీ గా రావటానికి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, గత 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా పోడు రైతులకు పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తే, ప్రభుత్వాలు మారినా కూడా పోడు రైతుల సమస్యలు మారడం లేదని, ఒక గొప్ప మనస్సుతోని పోడు భూములకు పట్టాలు ఇచ్చింది కేసీఆర్ అనే విషయం యావత్ తెలంగాణా ప్రజలకు తెలుసునని,ఇక మీ ఆరు గ్యారెంటీ ల విషయాన్నికొస్తే మీరు చేసింది చారడు, చెప్పేది బారెడు అన్నట్టున్నదనీ,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఎప్పుడు ఇచ్చారు ఎవరికి ఇస్తున్నారో నిరూపించాలని, ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణ మాఫీ చేస్తే, బ్యాంకుల ఎదుట రైతులు ఆందోళన ఎందుకు చేస్తున్నారనీ, సంపూర్ణంగా రుణమాఫీ ఎక్కడ జరిగిందో చూపించాలని సవాలు విసిరారు. రుణమాఫీ కాని రైతుల మాట ఏంటని, రుణమాఫీ కానీ రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ మనో వేదనతో గురవుతున్నారని, వెంటనే రుణమాఫీ కానీ రైతులకు ఖాతాల్లో డబ్బులు వేయాలని మండి పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో కరెంటు ఏ విధంగా ఉండేదో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజుకు ఎన్ని సార్లు పోతుందో మీ మంత్రులే సాక్ష్యం అని తెలిపారు.ఈ చిల్లర విమర్శలు మానుకొని మీ స్థాయి గుర్తుంచుకొని మాట్లాడాలని, మీరు చేస్తున్న విమర్శలు నేతి బీరకాయలకు, నేతి ఉంటదన్నది ఎంత సత్యమో, మీరు చేసిన ఆసత్యం ప్రచారం కూడా,అంత సత్యమని హెద్దేవా చేశారు.

# 27న చలో హరిహర కళాభవన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఈనెల 27న తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్. లో హరి హర కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రను దిగ్విజయంగా విజయవంతం అవుతున్నందున రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమకారుల పట్ల తెలంగాణ ఉద్యమకారులకు అందేటువంటి హక్కుల గురించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య యాత్రను చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ తెలంగాణ హక్కుల గురించి ఎప్పటికప్పుడు తెలంగాణ ఉద్యమకారులను జాగృతం చేస్తూ వెన్నుతట్టి ముందుకు నడిపిస్తున్నటువంటి రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమాభి వందనాలు తెలియజేశారు.అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఎప్పటికప్పుడు తెలంగాణ ఉద్యమకారులకు దిశా నిర్దేశం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులకు వెన్నుదన్నుగా నిలుస్తూ చైతన్య పరుస్తూ ఈ యొక్క తెలంగాణ చైతన్యాత్రను ముందుకు తీసుకు పోవడం లో ముఖ్య భూమిక ను పోషిస్తున్నందుకు సంతోషకరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్న కు ధన్యవాదాలు తెలియజేశారు ఈనెల 27న తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లోని హరహర కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉంటుంది. కాబట్టి తెలంగాణ ఉద్యమకారు అందరు కూడా ఈ యొక్క ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నందుగల సంక్షేమ భవనం లో సేవాలాల్ సేన 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది.మొదట మేరమా యాడి కి,సేవా లాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా యువసేన అధ్యక్షులు భరత నాయక్ పరమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు, %ఋఖీ% సపావత్ బాలకృష్ణ చౌహాన్, %ఖుూా% గిరిజన ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజర్ దుర్గా నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోతు శివ నాయక్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ... సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్ నాయకత్వంలో అనేక సమస్యలపై పోరాటాలు చేస్తూ అనేక విజయాలను సంజీవ నాయక్ కృషి పట్టుదలతో సాధించుకోవడం జరిగిందని, జాతిని ఏకతాటిపై తెచ్చి హక్కులు చట్టాలను కాపాడుతామని గిరిజన జాతి మహిళలకు రక్షణ కల్పించడంలో ఈ సంఘం ప్రధాన భూమిక పోషిస్తుందని తెలియజేయడం జరిగింది. భూక్య సంజీవ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన సంఘస్థాపన తర్వాత ఒక దశాబ్ద కాలంలో సంజీవ నాయక్ నాయకత్వంలో సాధించిన విజయాలు సాధించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు2015 సెప్టెంబర్ 9 న బంజారా గురువు తపస్వి రామ్ రావ్ మహారాజ్ గారి చేతుల మీదుగా భూక్యా సంజీవ్ నాయక్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఏర్పడిన సేవాలాల్ సేన నాటి నుండి నేటి వరకు గిరిజన జాతికి వెన్నుదన్నుగా ఉంటూ సమస్యలను ముందు ఉండి పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి గూగుల్ చంద్ర నాయక్, రైతు సేన జిల్లా అధ్యక్షుడు పపావత్ రాందాస్ నాయక్, యువసేన అధ్యక్షులు భరత్ నాయక్, మహిళా అధ్యక్షురాలు రుకుమని భాయ్ గంశి బాయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల లచ్చు నాయక్ ఉద్యోగ సేన జిల్లా అధ్యక్షుడు ఫుల్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్, విష్ణు నాయక్ ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్ రాజు నాయక్ విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్ విజయ్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షుడు పరమేష్ నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు దేవ్ సింగ్ నాయక్ సుజాతనగర్ మండల అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ భూక్య సేవియా నాయక్ రమేష్ నాయక్ ప్రచార కార్యదర్శి వినోద్ నాయక్ రాష్ట్ర నాయకులు బానోతు మాన్సింగ్ నాయక్, దసరి, జిల్లా నాయకులు ఇస్లావత్ రాందాస్ నాయక్ బోడ మంగ్య నాయక్ సురేష్ నాయక్ ఆంజనేయులు నాయక్ నరేష్ నాయక్ హుస్సేన్ నాయక్ తందు తరులు పాల్గొన్నారు

# హారులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ లు త్వరలో....

ఎమ్మెల్యే విజయ రమణారావు
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండలం, కొలనూరు గ్రామంలో దాదాపు కిలో మీటర్ మేర రోడ్డును మంజూరు చేసి ఆ రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజి నిర్మాణం కోసం ముందుకు పోవడం జరుగుతుందని రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖ అధికారులతో, గ్రామస్తులతో కలిసి పర్యవేక్షించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఓదెల మండల కేంద్రంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పరిసరాలను పరిశీలించి మౌలిక సౌకర్యాల కు అధికారులు అందవేసి త్వరగా నివేదికను అందించాలని అన్నారు ఓదెల గ్రామంలోని రైతు వేదికను సందర్శించి రైతు రుణమాఫీ కానీ వారి కోసం స్పెషల్ గా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సెంటర్ ని ఏవో, ఏఈ లతో కలిసి సందర్శించారు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ,,గత బి అర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ విషయం లో ప్రజలను మోసం చేసింది.కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగా పూర్తి అయిన నిర్మాణాలను పరిశీలించారు.ఇంకా కొంత పనులు ఉన్నాయి దానిని త్వరగానే అధికారులతో నివేదిక తెప్పించి ప్రభుత్వాన్ని అందజేసి పనులను ప్రారంభిస్తాం దాన్ని తర్వాత నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు మంజూరు చేసి కట్టుకునే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిది అని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అళ్ళ సుమన్ రెడ్డిమాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, చీకట్ల.ముండయ్య, బోడకుంట చిన్నస్వామి, నాగపురి రవి గౌడ్, చింతల స్వామి, రాగిడి రవీందర్ రెడ్డి.దండు రవి. సదానందం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజి నారాయణరావు 110 వ జయంతి

కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక సెప్టెంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



కటూకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా కవి కాళోజీ నారాయణరావు గారి 110 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.పాల్వంచ పట్టణ పరిధిలోని భద్రాచలం రోడ్డు నందు గాల ఎస్సి బాయ్స్ హాస్టల్ నందు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ.ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన యావజ్జీవితాన్ని తెలంగాణకు అంకితంచేసిన ప్రచాకవి కాళోజీ అని తెల్లని కాగితంపై నల్లని అక్షర సేద్యం చేస్తూ అన్యభాషలు గాల్లో కొట్టుకు పోకుండా తెలుగు భాష గొప్పతనం తెలియజేస్తూ,పుటుక నిది చావు నిది బ్రతుకంత దేశనిది అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి కాళోజీ,నిజాం నిరంకుశ పాలనపై సిరా చుక్కలతో నిప్పు కనిక లాంటి రచనలు రాస్తూ యువకులను తెలంగాణ ప్రత్యక్ష ఉద్యమము వైపు నడిపించిన ప్రజా కవి కాళోజీ,ఆంధ్ర పాలకూల వివక్ష వల్ల ఆగమవుతున్న తెలంగాణ కోసం మళ్లీ తన కలంతో నిప్పు రవ్వ లాంటి కవితలను రాసి లక్షల మెదళ్లను కదిలిస్తు ప్రత్యేక తెలంగాణ పై తన గళాన్ని తెలంగాణ ప్రజలకు వినిపిస్తూ ఉద్యమ బాట పట్టాడు కాళోజీ,అందరి బాధ చూసుకుంటూ ఇదే నా గొడవ అంటూ కడవరకు సమర గీతికను పూరిస్తూ తన అక్షర గలముతో కవితలు రాస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడ్డ నిప్పు కానికల్లగా రచనలకు అందించిన విశ్వ మానవ విశాల హృదయుడు కాళోజీ నారాయణరావు గారికి కేంద్ర ప్రభుత్వం వారు వెంటనే భారతదేశ అత్యున్నత పురస్కారం అయినటువంటి భారతరత్న అవార్డు ఇవ్వాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు కాళోజీ నారాయణరావు కి భారతరత్న అవార్డు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము తరుపున సిఫారస్సు లేఖను భారత ప్రభుత్వనికి సిఫారసు చేయాలని కోరిన కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు ఈ యొక్క కాళోజి నారాయణరావు జయంతి వేడుకలలో పాల్గొన్నవారు తేల్లూరి వెంకన్న రాము నవీన్ కుమార్ సతీష్ కుమార్ ప్రవీణ్ వీరభద్ర%శీ% కిరణ్ కుమార్ అన్వేష్ కుమార్ నాగేశ్వరావు నారాయణ తదితతారులు పాల్గొన్నారు

# హాస్పిటల్ నందు ఉపయోగం లో లేని పరికరాలు వేలం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా హాస్పిటల్ నందు ఉపయోగం లో లేని పరికరాలు మరియు ఇతర వస్తువులను వేలం వేయడానికి హాస్పిటల్స్ సూపరెండెంట్ మరియు కమిటీ నిర్ణయించడం జరిగిందని, ఇట్టి వస్తువులను బిడ్డర్స్ పరిశీలించి సీల్డ్ కోటేషన్ లుతేది 11 నుండి 18వ తేదీ వరకు సమర్పించవలసిందిగా తెలిపారు. ఈ సీల్డ్ కోటేషన్ లు 20 వ తేది రోజున హైయెస్ట్ బిడ్డింగ్ చేసిన వారికి ఈ పరికరాలను ఇవ్వడం జరుగుతుందని జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తాసిల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, లక్ష్మీనగరం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ వాది, కవి కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సున్నం సమ్మయ్య కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ భాష సాంస్కృతికి కాళోజి నారాయణరావు చేసిన కృషి మరువలేనిదని, తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితో పాటుగా పర్ణశాల ఇంచార్జి హెచ్ఎం ఏజే ప్రభాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

ఉమ్మ నీరు తాగి మృతి చెందిన శిశువు ౹మూడు రోజులనుండీ కడుపులోనే....
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నాగార్జున సాగర్ నియోజకవర్గం సాగర్ నుండి కొండేటి చిన్ని, కృపారాణి దంపతులు ఈనెల 4వ తేదీన నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ కోసం అడ్మిట్ కావడం జరిగింది. 8వ తేదీన వారికి ఆపరేషన్ చేసి బేబీని బయటికి తీయడం జరిగింది. తీసినటువంటి బేబీ మూడు రోజులుగా కడుపులోనే నీరు తాగి లేటుగా ఆపరేషన్ చేయడం వల్ల బేబీ ఉమ్మనీరు తాగి మరణించడం జరిగింది. ఆ విషయం ధర్మ సమాజ్ పార్టీకి తెలవగానే వెంటనే స్పందించి బాధితుల పక్షాన హాస్పిటల్ ప్రాంగణంలో బాధితుల పక్షాన ధర్నా చేసి సూపర్డెంట్ తో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నలగొండ జిల్లా కో కన్వీనర్స్ జగన్ మహారాజ్, శంకర్ నల్లగొండ మండల కన్వీనర్ సైదులు, ధర్మ స్టూడెంట్ యూనియన్ సురేష్ , నాయకులు పాల్గొనడం జరిగింది.

# తెలియని మృతదేహం లభ్యం.

నిందితులను గుర్తించిన పోలీసులు.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 9 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామంలో ఈ నెల 4 రాత్రి సమయంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని గ్రామ పంచాయతీ సెక్రెటరీ మన్నె కృష్ణ స్థానిక శివంపేట పిఎస్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను చేదించారు. గోమారం గ్రామానికి చెందిన గంగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఫన్నీ ముక్కుల మణికంఠ గౌడ్ లుగా గుర్తించారు. గోమారం చౌరస్తాలోని బస్ స్టాప్ వద్ద గల వ్యక్తిని దొంగ అని భావించి ఇష్టం వచ్చినట్టు గాయపరచడంతో అట్టిదెబ్బలకు ఆ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయాడు. నిందితుల ఇద్దరినీ తూప్రాన్ సిఐ ప్రశ్నించగా తామే నేరం చేశామని ఒప్పుకోవడం జరిగింది. స్థానిక ఎస్సై మైపాల్ రెడ్డి నిందితుల ఇరువురిని రిమాండ్ కు తరలించారు.

# వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ సూచించారు. మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని చింతపండు వాడ ఏరియా లోని సిద్ధి వినాయక మరియు 100 ఫీట్ రోడ్ లోని అంజనీ పుత్ర గణేశ్ మండపంతోపాటు మరి కొన్ని ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆదివారం రాత్రి సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాట్లును పరిశీలించారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని పోలీసులకు సూచించారు.సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఉన్నారు.

# ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంపికయ్యారు.అదేవిధంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నియామకం అయ్యారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు. ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు. ఎమ్మెల్యే శంకర్ చైర్మన్ గా ఉన్న ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.

# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం.

## బిఆర్ఎస్ నాయకులు ఏంటే శ్రీనివాస్ కురుమ.



**ప్రజా గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లో బిఆర్ఎస్ నాయకులు ఏంటే శ్రీనివాస్ కురుమ, మీడియాతో మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన, ఎమ్మెల్యేలు, వారి సొంత లాభాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు హైకోర్టు తీర్పు, ప్రజలు స్వాగతించే తీర్పును ఇచ్చిందని త్వరలోనే తెలంగాణలో వీరి సభ్యత్వాలు రద్దయి ఉప ఎన్నికలు ఏర్పడతాయని, ఇలా ఒక పార్టీలో గెలిచి వేరే పార్టీలో పోయే వారికి తగిన గుణపాఠం తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, అన్నారు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు కే ఘన నివాళులు



**ప్రజా గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట ప్రతినిధి.**

జనగామ జిల్లా బచ్చన్నపేట ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని వారి విగ్రహానికి బచ్చన్నపేట మాజీ సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, బచ్చన్నపేట మండల పిఎ సిఎస్, చెర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్,బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ షబ్బీర్ హైమద్, మండల నాయకులు ఎండీ కైసర్,బొమ్మెన సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, తప్పెట్ల వినోద్ కుమార్ లు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ, కాళోజి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని, తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాలొజి అని కొనియాడారు తెలంగాణలో ఎంతోమంది కవులకు స్ఫూర్తి నింపిన ఆదర్శ వంతుడు కాలోజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్

**మన సాక్షి గొంతుక/ రాయికల్ టౌన్**





రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా నాగమల్ల శ్రీకర్,గౌరవ అధ్యక్షులుగా ఎం.డి ముజాఫర్,ఉపాధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్య,కోశాధికారిగా గుర్రాల వేణు,సంయుక్త కార్యదర్శిగా నాగిరెడ్డి రఘుపతి,కార్యవర్గ సభ్యులుగా బొమ్మకంటి వెంకటరమణ,పటేల్ నరేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్,వాసరి రవి యాదవ్,వాసం లింబాద్రి,ఎనుగంటి రవి లను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి,పాత్రికేయుల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు మరియు సభ్యులు వీరికి అభినందనలు తెలియజేశా రు.

# అమ్మ జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం

## రూ.6.50 లక్షలతో వైకుంఠ రథం అందజేసిన కుమారులు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**




జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామంలో శ్రీరం శెట్టి రాజమ్మ ఫౌండేషన్ (అమ్మ ) జ్ఞాపకార్థం వారి కుమారులు ఉచిత వైకుంఠ రథాన్ని సోమవారం రోజున గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అమ్మ జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని ఆరు లక్షల 50 వేల రూపాయలతో వైకుంఠ రథాన్ని గ్రామ ప్రజలకు అందజేశానన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాణ కోసం ఈ వైకుఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన గ్రామానికి తన వంతుగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీనిచ్చారు. శ్రీరం శెట్టి రాజమ్మ ఫౌండేషన్ (భర్త) రాములు, కుమారులు యాదగిరి సార్ ,రాజు, నాగరాజు ,కూతురులు మేఘమాల కరుణ అల్లుళ్లు వెంకటయ్య సార్ రాజయ్య , గట్టు మల్లేశం, చింతపండు అంజయ్య, గుర్రాల రవీందర్ రెడ్డి ,రామిని మదన్మోహన్, కోక్కలకొండబాబు, ఈర్ల శివరాములు, ఆకిరెడ్డి శ్రీధర్, బోడ కుంటి మల్లయ్య , మామిడి ఐలయ్య, బాలచందర్, కృష్ణ, మామిడి మల్లయ్య, నీల పాపయ్య ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

## హైదరాబాద్ సభకు తరలి వెళ్ళిన పద్మశాలి సంఘం నాయకులు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరావు ,తెలంగాణ గవర్నమెంట్ సెక్రటరీ, మరియు చేనేత కమీషనర్ శ్రీమతి శైలజ రామాయ్యర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన చేనేత భారీ బహిరంగ సభ కు బచ్చన్నపేట మండల చేనేత పద్మశాలి సంఘం నాయకులు బస్సులలో తరలి వెళ్లారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చిత్రపటాలకు పాలభిషేక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూత్రిఫ్ట్ నేతన్న కు చేయూత రిలీజ్ చేయడం తో పాటు నూతన పథకం లు ఏర్పాట్ల ప్రకటన మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సు ప్రారంభం చేయడం జరుగుతున్న కార్యక్రమానికి తరలి వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర సొసైటీ అధ్యక్షులు విమల కృష్ణమూర్తి, పద్మశాలి సంఘం నాయకులు గుర్రపు బాలరాజు, గణపురం నాగేష్, గుండా కేశవులు, వల్లాల శ్రీనివాస్, వేముల మురళి, కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీత పాము రమేష్, గద్దం సుధాకర్, గద్దం భాస్కర్, శ్రీరామ్ శ్రీహరి, గణపురం వెంకటేశం, లక్ష్మణ్, మచ్చ సతీష్, మామిడాల పాండు, తదితరులు పాల్గొన్నారు




# లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా గంగం సతీష్ రెడ్డి

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**





బచ్చన్నపేట మండల లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా గంగం సతీష్ రెడ్డి నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సతీష్ రెడ్డి మాట్లాడుతూ మండల లయన్స్ క్లబ్ ఏర్పడిన కొన్ని సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు గాను పెన్నులు బ్యాగులు పరీక్ష కిట్టులు అందించడం, షుగర్ వ్యాధులకు టెస్టులు ఉచితంగా అందించడం, వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం, రక్తదాన శిబిరాలు, మెడికల్ వైద్య శిబిరాలు, నిరుపేదలకు ఆర్థిక సాయం అందించడం ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందన్నారు. లయన్స్ క్లబ్ ఆర్థిక లక్ష్యంగా సేవా కార్యక్రమాలు లక్ష్యంగా తమ వంతు కృషి అందజేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు కన్నా పరుశరాములు, బెజాడి సిద్ధులు, నరేడ్ల బాల్ రెడ్డి ఆంజనేయులు, పులిగిల్ల పూర్ణచందర్, రవీందర్ రెడ్డి, ముసిని రాజు గౌడ్, జిల్లా రాజయ్య, మేకల రంగారెడ్డి, నరోత్తం రెడ్డి, సిద్ది మల్లయ్య, మల్లేశం , మదన్ , పలువురు సభ్యులు పాల్గొన్నారు...